

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 7 ఆగష్టు , 2025 — 16 పేజీలు




# నిఘా నేత్రలెక్కడా..?

2వ పేజీలో...

## స్మార్ట్ దోపిడీలో మరో కోణం.. బిల్లుల చెల్లింపు కోసం అడ్డదారులు

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ నగరాన్ని భద్రతకు మారుపేరుగా నిలుపుదా మనుకున్న పోలీస్, మున్సిపల్ శాఖలకు నిధుల వరద పారుతుంది. సిగ్నల్స్,సిసి కెమెరాలు,కమాండ్ కంట్రోల్ సెంటర్ పేరిట 156 కోట్లకు స్కెచ్ వేసి సఫలమయ్యారు.అయితే పనులన్నీ పూర్తయ్యాక అవి పనిచేయక పోవడంతో బిల్లుల కోసం అడ్డదారుల్లో పయనిస్తున్న వైనంపై ప్రభాతవార్త వరుస కథనాలు వస్తున్నాయి. ఈ క్రమంలో స్మార్ట్ పనుల్లో కొత్తకోణం బయటపడింది.నగరాన్ని ట్రాఫిక్ రహిత నగరంగా మార్చేందుకు చేపట్టిన పనుల్లో అప్పటి ప్రజాప్రతినిధులు పనులు తమకు అనుకూలంగా చేయించినట్లు సమాచారం.

# కదిలే కాలమా.. కాసులే కొలమానమా..

## నాడు ఆరోపణలు... నేడు అందలం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బదిలీ




2వ పేజీలో...

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: శాంతిభద్రతలను నిరంతరం పర్యవేక్షించే ఖాకీల పోస్టింగ్ లు గాల్లో దీపం లా ఉన్నాయి. ఎప్పుడూ ఎవరి పోస్టింగ్ ఉడుతుంది..ఎవరు అధికారం చేపడతారన్న ఆలోచన చేసేలోపే అధికారులు మారుతున్నారు. ప్రజాప్రతి నిధుల పుణ్యమా అని కాలం కొలమానం వదిలి కాసులే కొలమానంగా మారిన వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.. కాసులే కొలమా నమా..? కరీంనగర్ జిల్లాలో పోలీసు పోస్టింగులు కాసులే కొలమానంగా మారాయని గడిచిన ఆరు నెలల బదిలీలు చూస్తే అర్ధం అవుతుంది.ఒకప్పుడు ఆరోపణలు వస్తే విధుల నుండి తప్పించి హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేసేవారు. ఇప్పుడు మాత్రం ఆరోపణలు వచ్చిన చోటు నుండి బదిలీ చేసి మరో జిల్లాకు పోస్టింగ్ లో పంపుతున్నారు.పనితీరు కానీ,సమర్ధత కానీ కొలమానం లేదు.డబ్బులు పెట్టడం పోస్టింగ్ పట్టడం ఆనవాయితీగా మారింది.




# బీసీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు..

2వ పేజీలో...

## ముస్లిం రిజర్వేషన్లను తీసేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- కామారెడ్డిలో ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి ఎందుకు వెళ్లారు
- కర్ణాటక రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పరిస్థితిని సిఎం సిద్ధరామయ్యను అడగాలి
- కాంగ్రెస్ వైఫల్యాలన్నీ బీజేపీపై నెట్టే ప్రయత్నం
- కాంగ్రెస్ ఓబీసీలను బీజేపీకి దూరం చేయాలనే కుట్ర
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

గోదావరిఖని, ప్రభాతవార్త. బీసీలపై కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, 42శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లను తీసేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గోదావరిఖనిలోని బల్మూరి అమరేందర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల విషయంలో ధర్నా చేపట్టారని, కామారెడ్డిలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఢిల్లీకి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు.

# బిసిల 42-శాతం రిజర్వేషన్లకై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..

ఢిల్లీ జంతర్‌మంతర్‌లో..
సత్తా చాటిన హుజురాబాద్ కాంగ్రెస్ నేతలు

16వ పేజీలో...



# ఏసీబీ వలలో జగిత్యాల డీటీఓ

## 22 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రవాణా శాఖాధికారి భద్రు నాయక్



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లిలో గల ఆర్టిఓ కార్యాలయంలో బుధ వారం రోజున డీటీఓ అధికారి భద్రు నాయక్ తన వ్యక్తిగత డ్రైవర్ ద్వారా ఒక వ్యక్తి నుంచి రూ. 22,000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు వివరాలు

2వ పేజీలో...

# విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలి.

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

ముందస్తుగానే పాఠాలు చదివి,తరగతి గదికి వెళ్లాలి..

గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి..

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్‌లో ఆకస్మిక తనిఖీ..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త**

విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షి ంచారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను, చీర్లవంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని తరగతి గదులు, స్టాఫ్ రూమ్, స్టోర్ రూమ్, కిచెన్, లైబ్రరీ, టాయిలెట్స్ ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, మైక్రోబాయాలజీ ల్యాబ్ లను ఫ్యాషన్ డిజైనింగ్ ఫోటోగ్రఫీ స్టూడియోలను పరిశీలించారు. విద్యార్థులతో విద్యాభ్యాసం గురించి ముచ్చటించారు.బాస్కెట్బాల్ కోర్టును ఏర్పాటు చేయాలి హిస్టరీ సబ్జెక్టులో విద్యార్థులకు కలెక్టర్ పాఠాలు బోధించి. ప్రశ్నలు అడిగి సమాధానలు రాబాట్టారు. విద్యార్థులు ప్రతిరోజు సాయంత్రం ఆదుకునేందుకు బాస్కెట్బాల్ కోర్టును ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు అన్ని సబ్జెక్ట్స్ లపై పట్టు సాధించాలని సూచించారు. పాఠ్యాంశాలపై వచ్చే సందేహాలు, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని తెలిపారు.విద్యాలయాల ఆకస్మిక తనిఖీ తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో పాఠ్యాంశాల బోధనను పరిశీలించారు. ప్రతి విద్యార్థితో ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, ఇతర పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, సమస్యల పరిష్కారంపై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

**గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి..**

జిల్లాలోని అన్ని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంజూరు చేస్తున్నారు. ఇందులో భాగంగా చీర్లవంచ గ్రామంలోని పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దానిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు.

# నిఘా నేత్రలెక్కడా....?

-స్మార్ట్ దోపిడీలో మరో కోణం..

-బిల్లుల చెల్లింపు కోసం అడ్డదారులు

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:**

స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ నగరాన్ని భద్రతకు మారుపేరుగా నిలుపుదామనుకున్న పోలీస్, మున్సిపల్ శాఖలకు నిధుల వరద పారుతుంది. సిగ్నల్స్,సిసి కెమెరాలు,కమాండ్ కంట్రోల్ సెంటర్ పేరిట 156 కోట్లకు స్కెచ్ వేసి సఫలమయ్యారు.అయితే పనులన్నీ పూర్తయ్యాక అవి పనిచేయక పోవడంతో బిల్లుల కోసం అడ్డదారుల్లో పయనిస్తున్న వైనంపై ప్రభాతవార్త వరుస కథనాలు వస్తున్నాయి. ఈ క్రమంలో స్మార్ట్ పనుల్లో కొత్తకోణం బయటపడింది.నగరాన్ని ట్రాఫిక్ రహిత నగరంగా మార్చేందుకు చేపట్టిన పనుల్లో అప్పటి ప్రజాప్రతినిధులు పనులు తమకు అనుకూలంగా చేయించినట్లు సమాచారం.సిగ్నల్స్ ఏర్పాటు చేయగా మిగిలిన సీసీ కెమెరాలు వారి భద్రతకు ఉపయోగపడేలా ఏర్పాటు చేసుకున్నట్టు తెలిసింది. మొత్తం 335 కెమెరాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద సుమారు వంద కెమెరాలు ఏర్పాటు చేయగా, మిగిలిన రెండు వందలకు పైగా కెమెరాలు అప్పటి ప్రజాప్రతినిధులు,బడా అధికారుల ఇండ్లు ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం.బిల్లుల చెల్లింపు కోసం అడ్డదారులు తొక్కుతున్నారన్న సమాజాన్ని వార్త వెలికితీయడంతో అందులో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఇప్పటికే కాంట్రాక్టర్ తన బిల్లులు రాబట్టుకునేందుకు కీలక ఉన్నతాధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో అక్రమాలు వెలుగులోకి రావడం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో చర్చనీయాంశంగా మారింది. మరోవైపు కాంట్రాక్టర్ బిల్లుల కోసం ప్రజాప్రతినిధులు కూడా ఒత్తిడి తెస్తుండడంతో అక్రమాలు జరిగింది నిజమేనని తెలుస్తుంది. అదేవిధంగా పోలీస్ శాఖ అడ్డుపెట్టుకొని బిల్లులు రాబట్టుకోవాలనుకున్న కాంట్రాక్టర్ అక్రమాలు బయటికి వస్తుండడంతో తప్పులు సరిదిద్దుకొని పనులు సక్రమంగా కొనసాగేలా చూసేందుకు ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించిన సిగ్నల్ వ్యవస్థలో లోపాలు ఇక్కడ టెక్నీషియన్లకు అంతుచిక్కకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిసింది. సాధ్యమైనంత త్వరగా అన్ని జంక్షన్ లలో సిగ్నల్ వ్యవస్థను పనిచేసేలా చేసి తన బిల్లు రాబట్టుకోవాలని కాంట్రాక్టర్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.ఏది ఏమైనప్పటికీ స్మార్ట్ నిధుల దోపిడీలో ఉన్నతాధికారులు చొరవ చూపకపోతే పనులు కాకుండానే బిల్లులు పొందిన కాంట్రాక్టర్ ముఖం చాటేసే అవకాశం ఉంది.ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపితే నిజానిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని చర్చ జిల్లాలో కొనసాగుతుంది...

## ఎసిబి వలలో జగిత్యాల జిల్లా ఆర్టీవో అధికారి

**22 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జిల్లా రవాణా శాఖధికారి బద్రు నాయక్**

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త**

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి లో గల ఆర్టిఓ కార్యాలయంలో బుధవారం రోజున ఆర్టీఏ అధికారి బద్రు నాయక్ తన వ్యక్తిగత డ్రైవర్ ద్వారా ఒక వ్యక్తి నుంచి రూ. 22,000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు వివరాలు ఇలా ఉన్నాయి కోరుట్లకు చెందిన శశిధర్ అనే వ్యక్తి జెసిబి కి సరైన పత్రాలు లేవని డిటిఓ వెహికల్ ని సీజ్ చేయడంతో పాటు బాధితుడు ఫోన్ కూడా తీసుకున్నారు వెహికల్ పై ఎలాంటి కేసు కాకుండా ఫోన్ తిరిగి ఇవ్వడానికి 40,000 లంచం డిమాండ్ చేయగా 35 వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారు ఇందుకుగాను 2025 ఆగష్టు 4వ తేదీన 13 వేల రూపాయలను చెల్లించగా మిగతా 22 వేల రూపాయలను బాధితుడు ఆగష్టు 6 వ తేదీ బుధవారం రోజున ఆర్టీఏ అధికారి తన వ్యక్తిగత డ్రైవర్ ద్వారా లంచం తీసుకుంటుండగా పక్క సమాచారంతో అవినీతి నిరోధక శాఖ ఏసీబీ అధికారులు కార్యాలయం ముట్టడి చేసి రెడ్ హ్యాండెడ్ గా సాక్షాదారాలతో బద్రు నాయక్‌ను డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని బద్రు నాయక్ పై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్ తెలిపారు ఈ సంఘటనతో జిల్లా ఆర్టీఏ కార్యాలయంలో ఉద్రిక్తత నెలకొంది ప్రజలు డ్రైవింగ్ లైసెన్సులు రిజిస్ట్రేషన్ల కోసం వరుసలో నిలబడే వారు అధికారుల అవినీతి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు జిల్లాలో ఏసీబీ అధికారుల నిఘా పెరగడంతో అవినీతి అధికారుల్లో భయం మొదలైంది గతంలో ఏసీబీ అధికారులను సంప్రదించాలంటే టోల్ ఫ్రీ నెంబర్ 1064 మాత్రమే అందుబాటులో ఉండేది కానీ ప్రస్తుతం ప్రజలకు మరింత చేరువయ్యేలా ఏసీబీ సోషల్ మీడియా లో ను యాక్టివ్ గా ఉంటూ 9440446106 వాట్సాప్ అందుబాటులోకి తేవడం తో మెయిల్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించడం తో బాధితులు అవినీతి అధికారుల పై చర్యలకు ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరుగుతుంది.

అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన పోలీస్ శాఖలో నిజాయితీ గల అధికారులకు చోటు లేకుండా పోయింది.గత ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ లు చేసి సంపాదించుకున్న అధికారులే నేడు పోస్టింగులు చేస్తున్నారు. లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ లకు వెళ్ళని ఎందరో అధికారులు గత పదేళ్లుగా ఎవరికీ చెప్పలేక ఎవరిని అడగలేక కాలం వెళ్లదీస్తున్నారు.

అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన పోలీస్ శాఖలో నిజాయితీ గల అధికారులకు చోటు లేకుండా పోయింది.గత ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ లు చేసి సంపాదించుకున్న అధికారులే నేడు పోస్టింగులు చేస్తున్నారు. లా అండ్ ఆర్డర్ పోస్టింగ్ లకు వెళ్ళని ఎందరో అధికారులు గత పదేళ్లుగా ఎవరికీ చెప్పలేక ఎవరిని అడగలేక కాలం వెళ్లదీస్తున్నారు.

**నాడు ఆరోపణలు:**

జిల్లా పోలీస్ శాఖలో వారానికోక పోలీస్ అధికారి బదిలీ జరుగుతుంది.ఎవరు వచ్చారో తెలుసుకునేలోగా మరో అధికారి వస్తున్నారు.కనపడని నాలుగో సింహం అన్నట్టు పేరొందిన పోలీసులు నిజంగా కనపడకుండానే పోస్టింగ్లకు వచ్చి వెళ్తున్నారు.అధికారులకు కనీసం రెండేళ్ల కాలపరిమితి పని చేయాలని నిబంధనలు ఉన్న కరీంనగర్ కమిషనరేట్ లో మాత్రం అమలు కావడం లేదు. గతంలో ఉన్న పోలీస్ బాస్ ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా పోస్టింగులు సమర్థులైన వారికి ఇచ్చారు.అధికారి పనితీరు నచ్చని నేతలు అతనిని బదిలీ చేయించే ప్రయత్నాలు చేశారు.అనుకోని పరిస్థితిలో బదిలీ కావడంతో నేతలకు అందివచ్చిన అవకాశంగా మారింది. కాసులు కురిపించిన వారికి పోస్టింగులు కల్పించడమే పనిగా పెట్టుకున్న నేతలు అధికారుల సమర్థత కానరావడం లేదు.

అవినీతి ఆరోపణలతో పోస్టింగ్ కోల్పోయిన ఒక పోలీసు అధికారికి నగరంలో కీలక పోస్టింగ్ రావడం చర్చనీయాంశంగా మారింది.విధులు పక్కన పెట్టి వినోదాలకు పెద్దపీట వేసిన సదరు అధికారికి పోస్టింగ్ రావడం వెనక జిల్లా కీలక నేత అండదండలేనని విశ్వసనీయంగా తెలుస్తుంది.ఆరోపణలున్న అధికారికి పోస్టింగ్ కోసం అనవసర బదిలీ చేశారని తెలుస్తున్న అడిగేవారు లేరు.గతంలో ప్రభాతవార్త పోలీస్ పోస్టింగ్,బదిలీల విషయంలో జరుగుతున్న అవకతవకలపై వరుస కథనాలు రాయడంతో పోస్టింగులు ఎవరికి ఇవ్వకుండా కొన్ని రోజులు ఆపడం జరిగింది..ఒకేసారి పెద్ద మొత్తంలో బదిలీలు జరిగితే సందేహం వస్తుంది అనుకున్నారో ఏమో గానీ,కొంచెం సమయం తీసుకొని ఒక్కొక పోలీస్ అధికారిని బదిలీ చేస్తుండటం కరీంనగర్ కమిషనరేట్ లో చర్చనీయాంశంగా మారిందనే చెప్పుకోవచ్చు..పనితీరు,సమర్థతకు ప్రాతినిధ్యం లేని చోట పనిచేయలేక మరో జిల్లాకు వెళ్లేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.ఇదే కొనసాగితే ప్రభుత్వ కాలపరిమితి ముగిసేలోగా కనపడని నాలుగో సింహాలు అంతరించిపోయే అవకాశం లేకపోలేదు.

# బీసీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు**

**గోదావరిఖని, ప్రభాతవార్త**



బీసీలపై కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, 42శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లను తీసేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గోదావరిఖనిలోని బల్మూరి అమరేందర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల విషయంలో ధర్నా చేపట్టారని, కామారెడ్డిలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఢిల్లీకి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యని పిలిచారని, మరి కర్ణాటక రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పరిస్థితి గురించి రేవంత్ రెడ్డి సిద్ధరామయ్యని అడగాలని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ నాయకులు పదేపదే బీజేపీపై అభాండాలు వేస్తూ, తమ వైఫల్యాలన్నీ బీజేపీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లపై బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు భేషరతుగా మద్దతు తెలిపారని, ఆ తర్వాత బిల్లు పాస్ అయి 6 నెలలు గడిచిందని, అంతకంటే ముందు స్థానిక సంస్థల, పంచాయతీల గడువు తీరి ఏడాది గడిచిపోయిందని, అయినా స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు ఇస్తామని ప్రయత్నం చేస్తోందని, దీంతో అస్కలెన బీసీలకు 42 నుంచి 32 శాతానికి పడిపోనున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటోందని, కానీ ఆ 42 శాతాల్లో 10 శాతం ముస్లింలను చేర్చి, బీసీ జాబితాలోకి మతపరమైన రిజర్వేషన్లను చొప్పించడం ద్వారా అస్కలెన బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తోందని అన్నారు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇచ్చి, బీసీ రిజర్వేషన్లను కుదించిందని, దీనిపై కేసు ఇంకా కోర్టులో పెండిరగ్‌లో ఉందని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 శాతం రాజకీయ ముస్లిం రిజర్వేషన్లు పెంచి బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు రానివ్వకుండా కుట్ర చేస్తోంది. గతంలో హెచ్ఎంసిలో 50 బీసీ రిజర్వ్ డివిజన్లలో 35 పైగా సీటు ఎంఐఎం పార్టీ గెలిచిందని, దీంతో అస్కలెన బీసీలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు 10 శాతం ముస్లిం రిజర్వేషన్ల గురించి చెప్పలేదని, ఆర్డినెన్స్ తీసుకువచ్చిన కాపీని బహిర్గతం చేయలేదని, ఇప్పుడు బీజేపీ కోఆపరేట్ చేయడం లేదని విమర్శిస్తున్నారని, ప్రధాని నరేంద్ర మోదీ సమయం ఇవ్వడం లేదని మాట్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్తే రాహుల్ గాంధీ టైమ్ ఇవ్వలేదని, కాని ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఢిల్లీలో చేస్తున్నది మొత్తం డ్రామా అని అన్నారు. కాంగ్రెస్ ఓబీసీలను బీజేపీకి దూరం చేయాలనే కుట్ర చేస్తోందని, బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రధాని నరేంద్ర మోదీని 'కన్వర్టెడ్ బీసీ' అంటూ కాంగ్రెస్ నాయకులు విమర్శించడం దారుణమన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీ ప్రధానిని చేయలేదని, ఉమ్మడి ఏపీతోపాటు నేటి తెలంగాణలో ఒక్క బీసీ సీఎంను చేయలేదని, రాష్ట్ర కేబినెట్‌లో, నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని, మీరా బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం కేటాయించాలనుకోవడం.. మతపరమైన బుజ్జగింపు రాజకీయమేనని, ఇది బీసీలకు అన్యాయం చేసే బిల్లు, ముస్లింలకు మాత్రమే మేలు చేసే బిల్లు అని అన్నారు. బీసీ రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశం కాంగ్రెస్‌కు లేదని, కాబట్టే ఢిల్లీకి పోయి, కేంద్రంపై నెపం నెట్టి, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ధర్నా పేరుతో నాటకమాడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఆసిఫాబాద్, మంచిర్యాల, కాగజ్ నగర్ ప్రాంతాల్లో రైతులకు పైసా లాభం లేదని, సాగునీరు రావడం లేదని అన్నారు. లక్షల కోట్ల ఖర్చుతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో తుమ్మడిహట్టిలో ప్రాజెక్టు కట్టేందుకు నిర్ణయించి, దాని డిపిఆర్ కేంద్రానికి సమర్పిస్తే తప్పకుండా ప్రధానమంత్రి కృషి సించాయి యోజన నుంచి,.. నిధులు, రుణసాయం అందిస్తుందని, అప్పుడు ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ రూపొందించి సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, బిజెపి రాష్ట్ర నాయకులు గోమాస శ్రీనివాస్, ధర్మపురి, జక్కుల నరహరి తదితరులున్నారు.

# గడియ గడియ కి విద్యుత్ కోత..మరోవైపు విపరీతమైన ఉక్కపోత.

## విద్యుత్ కోతతో ఇబ్బంది పడుతున్న రైతులు సామాన్య ప్రజలు

బీర్ పూర్ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని చుట్టుప్రక్కల గ్రామాలలో గత వారం రోజులుగా ఉదయం నుండి సాయంత్రం వరకు కరెంటు కోతలతో సామాన్య ప్రజలు ముఖ్యంగా రైతులు ఇబ్బంది పడుతున్నట్టు తెలుపుతున్నారు. ప్రస్తుతం పొలాలలో నాట్లు వేసే సీజన్ కావడంతో పొలాలు దుక్కుదిన్నీ జంబు కొట్టే సమయానికి త్రీ ఫేజ్ కరెంటు లేక పొలాలలో నీరు ఉండక అవస్థలు పడుతున్నట్టు రైతులు తెలుపుతున్నారు. గత కొన్ని రోజులుగా వాట్సాప్ గ్రూప్ లలో ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వారు విద్యుత్ అంతారాయం కు సంబంధించి సమాచారాన్ని వెంట వెంటనే అందిస్తు విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్నట్టు తెలియజేస్తున్నప్పటికీ,విద్యుత్ అంతరాయం విద్యుత్ అధికారుల వల్లనా కాకపోయినప్పటికీ పొలాలు నాట్లు వేసే సమయంలో ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం చాలా ఇబ్బందికర పరిస్థితి ఉందని రైతులు తెలుపుతున్నారు. ఉదయం వేళలో కాకుండా రాత్రి వేళలో కూడా నిరంతరం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని మరోవైపు గత రెండు రోజులుగా విపరీతమైన ఉక్కపోతతో సామాన్య ప్రజలు పిల్లలు ఇండ్లలో ఉండలేక తీవ్ర అవస్థలు పడుతున్నట్టు ఎందుకు విద్యుత్ కోత జరుగుతుందో అని గతంలో నిరంతరం విద్యుత్ అందేదని ఇప్పుడు ఈ విధంగా నిరంతర కోత వలన విపరీత ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ప్రజలు తెలుపుతున్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ అంతరాయ సమస్య గురించి ఆలోచించి ఎటువంటి అంతరాయాలు కలగకుండా మరమ్మత్తులు వీలైనంత తొందరగా పూర్తి అయ్యేవిధంగా చూసుకోవాలని గ్రామాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా పొలాలు నాట్లు అయ్యేవరకు నిరంతర విద్యుత్ అందే విధంగా చూడాలని, ఈ విద్యుత్ కోతల వలన సామాన్య ప్రజలు విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఇబ్బందులనుంచి విలాంత తొందరగా పరిష్కారం చూపాలని బీర్ పూర్ మండల రైతులు , సామాన్య ప్రజలు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.

# వేములవాడలో ఘనంగా కళాతపస్వి యెల్ల పోశెట్టి 60వ జన్మదిన వేడుకలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడకు చెందిన ప్రముఖ కళాతపస్వి, ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్, నృత్య కళానికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి 60వ జన్మదిన వేడుకలు బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్య కళానికేతన్ సేవా సంస్థ, జిల్లా సంస్కృతిక కళాసంస్థల సమాఖ్య, వెన్నమల్ల కళా బృందం, శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం తదితర సంస్థలు కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించాయి. రాజన్న స్వామివారి దర్శనం ద్వారా ప్రారంభమైన ఈ కార్యక్రమంలో యెల్ల పోశెట్టి రాజన్నకు కోడె మొక్కు చెల్లించి, ఆశీస్సులు పొందారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని డీపీఆర్ఓ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి వంగల శ్రీధర్ యెల్ల పోశెట్టిని సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కళాకారుల ప్రధాన కార్యాలయం, శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం కార్యాలయాల్లోనూ యెల్ల పోశెట్టికి ఘనసన్మానం జరిపి, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా "మై వేములవాడ" చారిటబుల్ ట్రస్ట్, "సాయి రూప" సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కళాకారులందరికి భోజన సదుపాయం కల్పించబడింది. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల సందర్భంగా కళాకారులు, వ్యాపారులు, కుటుంబ సభ్యుల మధ్య యెల్ల పోశెట్టి కేక్ కట్ చేస్తూ తన 60వ జన్మదినాన్ని జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కళాకారులు నృత్యాలు, పాటలతో ప్రేక్షకులను అలరించారు.ఈ వేడుకలలో బీజేపీ చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లేశం, సీనియర్ నాయకులు చిలుముల హనుమయ్య చారి, బోరుగాయ తిరుపతి, తెల్లం మురళి మధు, డాక్టర్ జీ నర్సం, వనం రాజయ్య, బొజ్జ బొడ్డు నారాయణ, ఎల్లయ్య, పులకం లచ్చయ్య, బుర్రి శంకరయ్య, పిన్నింటి హనుమన్లు, కుశ హరీష్, సత్రం సరిత తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జివిఎల్ఎన్ రావు ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ జయశంకర్ త్యాగం మరువలేనిదని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ఆయనతోనే సాధ్యపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ జె.రాపేశం, ఐ.బన్సీలాల్, ఇ.శ్రీనివాస్, పి.జయ, డాక్టర్ జి.చంద్రమౌళి, ఎన్.పూర్ణచందర్, ఎన్.లింగమూర్తి, ఎన్.జెరూష, కె.రుక్మ, డాక్టర్ ఎం.శివదాస్, ఎంవికె రెడ్డి, పి.సంపత్, డి.అశోక్ తదితరులున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ వాణి పాఠశాలలో బుధవారం మెడికవర్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ లోకేష్ వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది బి.హరీష్, ఎస్.రమేష్, వి.శ్రీకాంత్, టి.కిరణ్, స్థానిక వైద్యులు డాక్టర్ రాజశేఖర్, పాఠశాల కరస్పాండెంట్ జి.లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపల్ జి.మానస, ఇన్‌ఛార్జి ఎస్.అశోక్ పాల్గొన్నారు.

## గాలిలో ఆగిపోయిన గల్ఫ్ కార్మికుని గుండె

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ ప్రాంతానికి చెందిన శ్రీరాముల శ్రీధర్ (46) గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ లో జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం రోజున ఉదయం 1గంటకు సౌదీ నుండి హైదరాబాద్ కు వస్తుండగా మార్గమధ్యంలోనే హార్ట్ ఎటాక్ రావడంతో అస్వస్థతకు గురయ్యాడు. ఇట్టి విషయాన్ని సిబ్బందితో తెలియజేయగా విమానాన్ని వెంటనే ముంబై అత్యవసర ల్యాండింగ్ చేసి, డాక్టర్ల సహాయంతో సిబ్బంది అతనికి సిపిఆర్ చేయగా ఎలాంటి చలనం లేకపోవడంతో మరణించాడని ధ్రువీకరించారు. ఇంటికి వస్తున్న క్రమంలో విమానంలో గుండెపోటుతో మృతి చెందాడు అన్న విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నారుగా విలపిస్తున్నారు. మృతునికి భార్య వీణతో పాటూ ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# బ్రాండెడ్ సీసాల్లో చీప్ లిక్కర్ మద్యం

**-ఇంట్లోనే గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు**

**-ఇద్దరి ముఠా సభ్యులను పట్టుకున్న వేములవాడ ఎక్సైజ్ పోలీసులు**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



బ్రాండెడ్ మద్యం సీసాల్లో చీప్ లిక్కర్ మద్యాన్ని నింపి గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్న ఇద్దరు ముఠా సభ్యులను వేములవాడ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీ.ఐ రాజశేఖర్ రావు పూర్తి వివరాలు వెల్లడించారు. వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన తునికి కార్తీక్ అనే యువకుడు బ్లాక్ అండ్ వైట్, విలియమ్స్ సన్స్ , బ్లాక్ డాగ్, రెడ్ లేబుల్, సిగ్నేచర్ వంటి బ్రాండెడ్ కంపెనీలకు చెందిన ఖాళీ మద్యం సీసాలను సేకరించి వాటిలో చీప్ లిక్కర్ మద్యాన్ని నింపి స్థానికంగా విక్రయాలు జరుపుతున్నాడు. ఈ క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం కార్తీక్ ఇంటికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా అక్కడ ఖాళీ నీళ్ల సీసాలలో నింపిన మద్యంతో పాటు పాటు బ్రాండెడ్ సీసాల్లో నింపిన మద్యం లభ్యమైంది. అనంతరం కార్తీక్ ను విచారించగా వేములవాడ పట్టణానికి చెందిన దామరపల్లి సంతోష్ అనే మరో యువకుడి సాయంతో గత 6నెలలుగా ఈ అక్రమ దందా నిర్వహిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. దీంతో ఇరువురిని అదుపులోకి తీసుకొని కార్తీక్ వద్ద నుండి 9 రెండు లీటర్ల వాటర్ బాటిల్స్, 9 ఒక లీటర్ వాటర్ బాటిల్స్, 3సిగ్నేచర్ బాటిల్స్ లోని మద్యాన్ని, అట్లాగే సంతోష్ వద్ద నుండి 750మిల్లీ లీటర్ల పరిణామంతో కూడిన 3 సిగ్నేచర్ బాటిల్స్, 3 విలియమ్స్ బాటిల్స్ తో పాటు ఐ.బి, ఆర్.సి రెడ్, రాయల్ గ్రీన్ బాటిల్స్ ఒక్కొక్కటి, అర్థ లీటర్ ఆర్.సి రెడ్ బాటిల్ ఒక్కటి స్వాధీనం చేసుకున్నట్లు, వీటి విలువ సుమారు 50వేల వరకు ఉంటుందనిగత 6నెలలుగా వీరు సుమారు 2లక్షల వరకు వ్యాపార లావాదేవీలు కొనసాగించినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు, తదుపరి చర్యల నిమిత్తం ఇద్దరిని కోర్టులో ప్రవేపెట్టనున్నట్లు సీ.ఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై రవి, టాస్క్ ఫోర్స్ ఎస్సై శైలజ, కానిస్టేబులు రాజు, యుగేందర్, సాయి కృష్ణ, శ్రీనివాస్, రాకేష్, సంజీవ్, స్రవంతి, లత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్థంబాన్ని ఢీకొని యువకుడి మృతి

**-రోడ్డుకు అతి సమీపంలో**

**విద్యుత్ స్థంబాలు, ప్రహారి గోడే కారణం**

చిగురుమామిడి, ప్రభాత వార్త:





చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన గిరబోయిన అజయ్ (21) అను యువకుడు నవాబుపేట గ్రామం నుంచి బుధవారం రోజున తన స్వగ్రామమైన సుందరగిరికి మోటార్ సైకిల్‌పై మధ్యాహ్న సమయంలో వస్తుండగా, గ్రామం లోని రాజ్యాంగ స్తూపం సమీపంలో బైక్ అదుపు తప్పి ఎదురుగా రోడ్డుకు అతి సమీపంలో ఉన్న రెండు విద్యుత్ స్థంబాలను ఢీకొట్టి, పక్కనే ఉన్న ప్రహారీ గోడకు తల తగిలి, పగిలి తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే మెదడు బయటపడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు అజయ్‌కు ఇద్దరు చిన్న కుమార్తెలు ఉన్నారు. భార్య రవళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆర్ సాయికృష్ణ తెలిపారు. మృతుడి మరణం తో కుటుంబం దిక్కు తోచని దీన స్థితిలో ఉన్న వైనం పలువురిని కంటతడి పెట్టిస్తుంది. మృతుడి తల్లీ, తండ్రి గత కొద్ది నెలల కిందటే చనిపోగా, ఒక సోదరి ఉంది, ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నట్లు బంధువులు తెలిపారు. ప్రభుత్వం కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్రలో పాలుపంచుకోవాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

హర్ ఘర్ తిరంగా యాత్రలో పాలుపంచుకొని, ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, జిల్లా కన్వీనర్, వీరీధ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని పద్మశాలి కులోన్నతి సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్య సాహసాలు దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ విజయవంతమైందన్నారు. ఆపరేషన్ సింధూర్ పై ప్రధాని మాట్లాడుతూ భారతదేశ విజయోత్సవానికి, ఆత్మగౌరవానికి సంబంధించిన సెషన్ అని, ఉగ్రవాదుల ప్రధాన కార్యాలయాన్ని నేలమట్టం చేసేందుకు ఈ వేడుకలు చేపట్టడం జరుగుతుందన్నారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు



ఉత్సాహంగా పాల్గొంటున్నారని, పేద ధనిక చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, వడ్డేపల్లి శ్రీనివాస్,నరేందర్ రెడ్డి, దొంతికెల నవీన్, భాగ్యలక్ష్మి, సుధవేణి మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్, ఎర్ర రాజేందర్, సీనియర్ నాయకులు తిరుమల వాసు, ధనుంజయ్, కంఠం ఉదయ్, తాహెర్ వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బీజేపీ, బీజేవైఎం రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సోషల్ మీడియాపై అవగాహన కలిగి ఉండాలి



**కోరుట్ల, ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు సోషల్ మీడియాపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మెట్పల్లి డీఎస్పీ అడ్లూరి రాములు, సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకట రమణలు అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, ఈమధ్య కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలపై కోరుట్ల పట్టణంలో సుమారు 1000 మంది విద్యార్థులతో స్థానిక పిబి. గార్డెన్లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటిపి ఫ్రాడ్స్, ఇన్స్టాగ్రామ్ ఫ్రెండ్స్, బ్యాంకు లోన్ ఫ్రాడింగ్స్, ఏపీకే యాప్ లింక్ మొదలగు నేరాల వల్ల జరుగుతున్న నష్టాల గురించి, క్లుప్తంగా వివరిస్తూ, విద్యార్థులకు స్కిట్ రూపంలో అందరికీ అవగాహన కల్పించామన్నారు. అపరిచిత కాల్స్ వచ్చి డిజిటల్ అరెస్ట్ చేశామని, మీ ఫోన్ ద్వారా ఓటిపి చెప్పాలని ఎవరైనా ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తే పొరపాటుగా సైబర్ నేరగాలు తమ డబ్బును కాజేస్తే 1930 నెంబర్ కు కాల్ చేసి తెలుపాలన్నారు. విద్యార్థులు తమ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ వంటి సోషల్ మీడియాలో తమ ఫోటోలను ప్రొఫైల్ పిక్ పెట్టకూడదని, ఆ పిక్ లో పెట్టడం ద్వారా సైబర్ నేరగాలి ఫోటో మార్ఫింగ్ చేసి ఇబ్బందులు గురి చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇట్టి విషయాలపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. వాట్సాప్ ద్వారా కొన్ని రకాల ఆప్స్ నమోదు చేసుకోవాలని వస్తున్నాయని వాటిని ఓపెన్ చేయడం ద్వారా మీ ఫోన్లు హ్యాక్ అయి ఫోన్ లోని డబ్బులు అన్ని కాజేసే అవకాశం ఉందని, అటువంటి ఆప్స్ ని ఓపెన్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సైలు కృష్ణ, దినేష్, కోరుట్ల ఎస్ఐ చిరంజీవి, ట్రస్మా టౌన్ ప్రెసిడెంట్ ఎంఎ. బారీ, ట్రెస్మా స్కూల్ యాజమాన్యం, పలు పాఠశాలల కళాశాలల నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌కి కేపీఎస్ విద్యార్థుల ఎంపిక..

**కోరుట్ల, టౌన్ ప్రభాత వార్త :** కోరుట్ల పబ్లిక్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు 4వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ కోసం ఎంపికయ్యారు. శనివారం, మెట్‌పల్లి మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ సెలెక్షన్స్లో కేపీఎస్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. తేజస్వి (9వ తరగతి) !! కిడ్స్ జావెలిన్ త్రోలో మెరుగైన ప్రదర్శనస్విత (5వ తరగతి) !! బ్రాడ్ జంప్లో ప్రత్యేక ప్రతి కనబరిచారు. ఈ



ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలు గురువారం ధర్మకంచ మినీస్టేడియం జనగాంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటున్నారని కేపీఎస్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు. విద్యాలయ అధ్యాపక సిబ్బంది, పిఈటీ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తు పోటీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం విద్యార్థుల క్రీడా నైపుణ్యాల పట్ల పాఠశాల ఇచ్చే ప్రాధాన్యతను చూపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ 91 వ జయంతి ఉత్సవాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలను ఎత్తిచూపుతూ, తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అన్నారు. వలస పాలకుల చెరలో బందీ అయిన తెలంగాణ తల్లి విముక్తి కోసం ఆయన తిరగని ప్రాంతం లేదని, సమస్త వనరుల సిరుల మాగాణమైన తెలంగాణ యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని అనుక్షణం పరితపించారన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌కు మార్గదర్శిగా, సమస్త తెలంగాణకు మార్గనిర్దేశకుడిగా ఆయన చేసిన కృషి సదా స్మరణీయమన్నారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక



లక్ష్యంగా పని చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కొనియాడారు. అనంతరం ఈశ్వరయ్య బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ పండుగలో భాగంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కార్యకర్తలు, నాయకులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, చీటి వెంకట్రావు, మురళి నాయకులు ఫహీమ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, అతిక్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కొండాపూర్లో మహాసంపర్క్ అభియాన్

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమం ప్రారంభించారు. మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో బూత్ నెంబర్ 16,17,18,19 లో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాలను వివరించారు. 11ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల చేస్తున్న మోసాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. తెలంగాణ ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పి బిజెపికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వడ్లగట్ల గణేష్,చందా రమేష్,అల్లె రాజేష్, మేడిపల్లి వెంకటేష్ మరియు మాజీ సర్పంచ్ బత్తిని రమేష్ శ్రీగాదె నరేష్,మరిపల్లి నగేష్,ఉసకోళ్ల రాజేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్ ఫోర్ పరీక్ష రాసి ఎంపికై గత డిసెంబర్లో మున్సిపల్ శాఖలో వార్డ్ ఆఫీసర్గా నియమితులమయ్యామని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు రావాల్సిన పేస్కేల్ తో పాటు తమను సీనియర్ అసిస్టెంట్లుగా, రెవెన్యూ ఇన్స్పెక్టర్గా మార్చాలని అభ్యర్థించామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

పద్మశాలి కులోన్నతి సంఘ అభివృద్ధి పనుల కోసం సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ భవనంలో పలు అభివృద్ధి పనులు మరమ్మత్తులకు, నిధులు కేటాయించాలని కోరామన్నారు. వినాయక చవితి, విజయదశమి నవరాత్రుల సందర్భంగా ఈ నిధులు కేటాయించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ప్రసాద్, గడ్డం మధు, జిల్లా ధనుంజయ్ లతోపాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**కోరుట్ల, ప్రభాతవార్త :** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలన మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ రవీందర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పింఛను పెంచే దాకా పోరాటం

-ప్రతి పెన్షన్ దారునికి ప్రభుత్వం 40 వేలు బాకీ

-ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్షనేత కెసిఆర్ విఫలమయ్యారు

-జగిత్యాల సన్నాహక సదస్సులో మందకృష్ణ మాదిగ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

ప్రభుత్వం చేయూత పింఛన్లను పెంచేదాకా పోరాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎల్జి గార్డెన్లో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాగర్జన సన్నాహక సభకు ఆయన హాజరై మాట్లాడారు. అధికారంలోకి రాగానే దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులకు రూ.4వేల పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు. 20 నెలలైనా పింఛన్లు పెంచకపోవడంతో ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వం రూ.40 వేలు బాకీ ఉందన్నారు. ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించారు. ఒత్తిడి తెచ్చేందుకు ఈనెల 13న హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, పింఛన్దారులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. పలువురు దివ్యాంగులు తమ బాధలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు దమాల గంగారాం, సురుగు శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, కార్యదర్శి ముత్తు, సీనియర్



నాయకులు నక్క సతీష్, బొల్లె అనిల్, బలే శంకర్, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బొల్లారపు దివాకర్, కో ఇంచార్జి పొడేటి సునీల్, నలవాల లక్ష్మణ్, బీర్పూర్ మండలం అధ్యక్షులు సుద్దాల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు అండ కార్యక్రమాన్ని బుధవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ, నమిలకొండ, తుర్కాశినగర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలని ప్రతి పల్లెలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయా గ్రామాల



కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సయ్య, రాజేందర్, సయ్యద్ అబ్దుల్లా, నాయకులు మల్లేశం, మహేష్, శోభన్, హుస్సేన్, నాగరాజు, గంగుల మల్లేశం, మల్లారెడ్డి, కిషన్ రెడ్డి, రాజమల్లు, నవీన్, రాజు, నాగార్జున, శ్రవణ్, రమణారెడ్డి, విజయ్, శ్రీకాంత్, శేఖర్, గంగయ్య, మల్లేశం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి ఉత్సవాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు బుధవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రం కోసం జయశంకర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బండ్ల భాస్కర్, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనలో జయశంకర్ సేవలు మరువలేనివి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాల వారోత్సవాలు

సారంగాపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండలం కేంద్రం లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా పుట్టిన ప్రతి బిడ్డ కు తల్లి పాలు పట్టించాలని ఆ పాలలో ఎన్నో పోషక పదార్థాలు కలిగి ఉండడం వలన బిడ్డ యొక్క వ్యాధి నిరోధక శక్తి మెరుగు పడటంతో పాటు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తుందని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు కాబట్టి ప్రతి బిడ్డకు డెలివరీ అయిన వెంటనే పాలు పట్టించాలని ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర పానీయాలు ఇవ్వకూడదు అని ఆరు నెలల నిండిన తర్వాత అనుబంధ పోషక ఆహారము మొదలు పెట్టాలని రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కూడా ఇవ్వాలని తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎండి వాహిఉద్దీన్, ఎంపీడీవో గంగాధర్, మెడికల్ ఆఫీసర్ రాధ, గ్రామ కార్యదర్శులు ప్రేమలత, నాగరాజు, సూపర్వైజర్ లత ఏఎన్ఎంస్, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ సంధ్యారాణి, విజయలక్షి శ్రీ,లక్షి శ్రీతల్లులు పిల్లలు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల ఈ.వీ.ఎం గోడౌన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో గల ఈ.వీ.ఎం గోడౌన్ కేంద్రాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ.వి.ఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలా తనిఖీ చేయడం జరుగుతుందని, అందులో భాగంగా బుధవారం ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట జగి త్యాల ఆర్డీఓ మధుసూదన్, కలెక్టరెట్ ఏ.ఓ. హకీం, ఎలక్షన్ సూపరింటెండెంట్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్‌కు నివాళులు అర్పించిన జగిత్యాల టిఎన్జీఓలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ సిద్ధాంత కర్త .ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ గారి జయంతి సందర్భంగా ఈరోజు నాంపల్లి హైదరాబాద్ లోని టిఎన్జీఓ కేంద్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి పాల్గొని తెలంగాణ స్ఫూర్తి ప్రధాత స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, జగిత్యాల జిల్లా నాయకులు రవీందర్, శ్రీనివాస్ స్వామి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ చాలా చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో స్ఫూర్తివంతమైన మార్గ నిర్దేశనం చేశారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఉద్యమంలో పాల్గొని నీళ్లు నియామకాలు నిధులు లలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షను ఎత్తిచూపారు. విద్యార్థులు వారి ఆదర్శవంతమైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో నిరంతరం పాల్గొనాలని తెలిపారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ,ఎన్సిసి ఆఫీసర్ రాజు, సాయి మధుకర్, గోవర్ధన్ ,సురేందర్, శ్రీనివాస్, ఎన్సిసి క్యాడెట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో గద్దర్ వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించి గద్దర్ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గద్దర్ గీతాలను ఆలపించిన సాంస్కృతిక సారథి కళాకారుల బృందంఈ కార్యక్రమంలో సారథి కళాకారులు రాగుల పరశురామ్ మహిపాల్ ఎములవాడ మల్లిక్ తేరాజేందర్ ప్రవీణ్ అశోక్ రమేష్ సురేష్ ప్రకాష్ రమ్య రాజేశ్వరి పంచాయతీ సెక్రటరీ గ్రామస్థులు పాల్గొన్నారు

# జయశంకర్ సేవలు మరువలేనివి

**-ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు**

**-కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:





తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మెట్పల్లి విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సంజయ్,సంఘం నాయకులతో కలిసి జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రజల కోసం చేసిన కృషి,త్యాగాలు, ఎవలేనివని కొనియాడారు.తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చేదోడు వాదోడుగా నిలవడమే కాకుండా, శాంతియుతంగా తెలంగాణ ఉద్యమాన్ని కొనసాగించి,రాష్ట్ర సాధనలో జయశంకర్ కీలక మైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లు జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జయశంకర్ సేవలను గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో మనుమయ సంఘం అధ్యక్షులు కొండ మురళి,కార్యదర్శి ఈశ్వర్, క్యాషియర్ మద్దెనపల్లి స్వామి, మాజీ అధ్యక్షులు పులిమామిడి చంద్రయ్య, కొడిమ్యాల వెంకటస్వామి,చుతాహరి గజేంద్ర భీష్మచారి,మ్యాడపు అశోక్, ఉపాధ్యక్షులు ఎదులాపురం కుమార్, ఎదులాపురం వెంకన్న, చంద్రగిరి రామకృష్ణ, మ్యాడపు శీను, వేణు, మాణిక్యం, గడిపల్లి భూమేశ్వర్, కృష్ణ, రవీందర్, గుగ్గిళ్ళ లక్ష్మణ్, సత్యనారాయణ, నరసయ్య, సాయి కృష్ణ, మట్టల గంగాధర్, మండలోజి గంగాధర్, అందె శ్రీనివాస్,ఏలేశ్వరం రాజన్న , విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘాల సభ్యులు, స్వర్ణకార సంఘ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో..

మెట్పల్లి స్వర్ణకార సంఘ భవనంలో బుధవారం తెలంగాణ పోరాట సమరయోధుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి పురస్కరించుకొని ఆయన ఫొటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా స్వర్ణకార సంఘ అధ్యక్షుడు వంగల మహేష్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి,వర్ధంతి కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ మలిదశ ఉద్యమలో పెద్దన్న పాత్ర పోషించారని ఆయన అడుగు జాడల్లో తెలంగాణ ఉద్యమంతో తెలంగాణ తెచ్చుకున్నామని పలువురు ఆయన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తోగిటి విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు సతీష్, కోశాధికారి మల్యాల శేఖర్, సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్, వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షుడు బెజ్జారపు నవీన్,ఉపాధ్యక్షుడు గాలిపెల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి వెంకటేష్, కోశాధికారి ఇల్లెందుల ఉదయ్, సహాయ కార్యదర్శి తోగిటి నరేష్,సిల్వర్ జ్యువెలర్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తోగిటి రమేష్, ఉపాధ్యక్షుడు బెజ్జారపు రఘునాథ్, ప్రధాన కార్యదర్శి కోటగిరి తిరుమల చారి, కోశాధికారి తునికి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వేములవాడ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీడీఓ కార్యాలయంలో...

పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఇంచార్జి ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈసందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్యాలయంలో..

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 91వ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మల్లాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని మొగిలిపేట్ గ్రామానికి చెందిన బొల్లి అరుణ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న (2004 -2005) పదవ తరగతి పూర్వ విద్యార్థులందరు అరుణ్ కుమార్ వారి కుటుంబానికి అండగా ఉండలనే ఉద్దేశ్యంతో ఆ కుటుంబాన్ని పరమార్శించి 45500/ రూ ఆర్థిక సహాయం అందజేశామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతోటి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రుడిని కోల్పోవడం అనేది చాలా బాధాకరమైన విషయమని తెలిపారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## తల్లిపాల వారోత్సవాలు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మొగిలిపేట ఆయా గ్రామాలలోలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు నిర్వహించడం జరిగింది ఈ ఈ కార్యక్రమంలో లో భాగంగా శ్రీమంతాలు అక్షర అభ్యాసాలు,అన్నప్రాసనలు చేయడం జరిగింది.ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ ఎంపీడీవో శశి కుమార్ డాక్టర్ వాహిని హెల్త్ సూపర్వైజర్లు ఎఎన్ఎంలు జిపి కార్యదర్శి శ్రీనివాస్ మండల అంగన్వాడి సంఘం అధ్యక్షురాలు శ్యామల మరియు అంగన్వాడీలు, ఆశాలు పాల్గొన్నారు

## మెట్ పల్లి వార్త



## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**-హెల్త్ సూపర్వైజర్ హేమలత**

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త :

అప్పుడే పుట్టిన గంటలోపు నుండి బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే శ్రేయస్కరం అని హెల్త్ సూపర్వైజర్ హేమలత అన్నారు. మండలంలోని వర్షకొండ గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు తల్లిపాల ప్రాముఖ్యంపై వివరించారు. అలాగే గర్భిణును తీసుకోవాల్సిన పౌష్టిగా ఆహారాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, పిల్లలకు అన్న ప్రసన్న చేశారు. ముర్రిపాల ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలకు వివరించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించవలసిన సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో గణేష్, ఏఎన్ఎం భవాని, అశాలు వినోద, సుప్రియ, ప్రమీల, వనిత, అంగన్వాడి కార్యకర్తలు త్రివేణి, చిన్న గంగు, పద్మావతి, నీలిమ గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫారం వితరణ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు వర్ష కొండ గ్రామానికి చెందిన నడుకుడ దేవేందర్ అనే వ్యక్తి 50 మంది విద్యార్థులకు తన సొంత డబ్బులతో యూనిఫారం అందజేశారు. కాగా ఆయనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్ విద్యార్థుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ గ్రంథాలయంగా నామకరణం

**-టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలోని పూర్వ గ్రంథాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ గ్రంథాలయంగా నామకరణం చేసినట్లు టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తెలిపారు.పట్టణంలో బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ..పూర్వం గ్రామీణ గ్రంథాలయాలలో పుస్తక పఠనం చేసి చైతన్యం చెందిన మన పూర్వీకులు తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. అప్పటి తరానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్.. విద్యార్థులు,కవులు, కళాకారులు,మేధావులను కూడగట్టి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారని,నేడు ఆయన త్యాగానికి ప్రతీక గా,ఆయన గౌరవార్థం గ్రంథాలయానికి ఆయన పేరును పెట్టినట్లు విజయ్ ఆజాద్ తెలిపారు.

## తల్లిపాలు పిల్లలకు శ్రేయస్సు

**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

తల్లిపాలు పిల్లలకు శ్రేయస్సు అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ అధికారి ప్రతిభ పాల్గొని.ఈ సందర్భంలో జువ్వాడి కృష్ణారావు అధ్వర్యంలో, అంగన్వాడీలు కలిసి ముగ్గురు మహిళలకు సీమంతం చేశారు. ముగ్గురు చిన్నారులకు అన్నప్రాసన చేసి,అనంతరం తల్లి పాల శ్రేష్ఠత గురించి కృష్ణారావు మహిళలకు వివరించారు. పుట్టిన పిల్లలకు తల్లి పాలు ఇవ్వడం వల్ల, బ్రెస్ట్ క్యాన్సర్ ను అరికట్టవచ్చని తెలిపారు. ఓ మహిళా మాట్లాడుతు మొదటి సంతానం సమయంలో కూడా తన కుటుంబ సభ్యులు సీమంతం చేయలేరంది. కానీ ఇలా అంగన్వాడిలు కలిసి సీమంతం చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపింది. ఇంత మంచి అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మెట్పల్లి అధికారి ప్రతిభ, మెట్పల్లి, ఇబ్రాహీంపట్నం మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్లు వెంకట్ రెడ్డి, తీపిరెడ్డి అంజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, జీవన్ పాల్గొన్నారు.



# అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.అర్హులైన పేదలందరి నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి లోని ఎస్ ఎస్ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్, కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. తంగళ్లపల్లి మండలంలోని అర్హులైన లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. వీటి ద్వారా పేదలకు రేషన్ అందుతుందన్నారు. మండలంలో నూతనంగా 1397 కొత్త కార్డులు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో 2224 మంది కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసి అందిస్తున్నామని వెల్లడించారు.ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ , ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని



కలెక్టర్ తెలిపారు.ప్రతి లబ్దిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కే కే మహేందర్ రెడ్డి మాట్లాతూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటి అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని తెలిపారు




# పాడి పశువులతో పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.నేడు పంపిణీ చేస్తున్న పాడిపశువులను వినియోగించుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.బుధవారం తంగళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు , కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని,వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగు లో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని కలెక్టర్ జిల్లా వెటర్నరీ అధికారిని ఆదేశించారు. నేడు 14 మంది లబ్ధిదారులకు ఇక్కరికి 2 చొప్పున 28 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఎటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన ప్రజలు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు మేం పడుతుందని అన్నారు.సబ్సిడీతో పంపిణీ చేసిన భక్తులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు.

# పౌష్టికాహారం అందిస్తూ,పాఠాలు బోధించాలి

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ప్రీ ప్రైమరీ పాఠాలు బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం చీర్లవంచలో నూతనంగా నిర్మించిన రెండు అంగన్వాడీ కేంద్రాల భవనాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కే కే మహేందర్ రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో మొత్తం 585 అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని వివరించారు. డీఎంఎఫ్టీ నిధులు రూ. 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో మొత్తం 49 నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని



భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా తంగళ్ళపల్లి మండలం చీర్లవంచలో నూతనంగా నిర్మించిన రెండు అంగన్వాడీ కేంద్రాల భవనాలను ప్రారంభించామని వివరించారు.ప్రీ ప్రైమరీ విద్య బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# విద్యుత్ కోత నిరసిస్తూ రైతుల ధర్నా రాస్తారోకో

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



విద్యుత్ కోత నిరసిస్తూ గంభీరావుపేట మండలం రాజుపేట, కొత్తపల్లి గ్రామాలకు చెందిన రైతులు బుధవారము ధర్నా రాస్తారోకో నిర్వహించారు. దుబ్బాక కామారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఉదయం నాలుగు గంటలకు వచ్చిన కరెంటు కనీసము దినమున ఐదు గంటలు కూడా ఉండడం లేదని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కొద్ది గంటల సరఫరా లో 10 గంటలు ట్రిప్ అవుతుందని, ట్రిప్పైన సమయం పూర్తి విద్యుత్ సరఫరా చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక విధానాలతో ఉన్న ప్రభుత్వం విద్యుత్ సమస్య పరిష్కరించని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రైతులు ఆరోపించారు. వారంలోపు సమస్య పరిష్కరిస్తామని ఏఈ హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ఆందోళనను విరమించారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని రైతులు ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్తపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు భూపతి సురేందర్, రాజుపేట మాజీ సర్పంచ్ అల్లే సత్యం, కొత్తపల్లి మాజీ సర్పంచ్ నాగరాజుగౌడ్ లతోపాటు నాయకులు శ్రీధర్, మహేష్, గౌస్ ఉద్దీన్, అల్లే సత్యం, సుధాకర్ రావు, రమేష్ లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా గద్దర్ వర్ధంతి వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

తెలంగాణ సంస్కృతిక సారధి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకలు బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన పాటతో ప్రజల్ని మేలుకొలిపి తన ఆటతో ప్రజలను చైతన్యం వైపు నడిపించి తుది శ్వాస విడిచే వరకు నడిపించిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో త్యాగాలు చేసి తుది శ్వాస వరకు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్, అధికార ప్రతినిధి పిట్ల రఘు, నాయకులు కడారి సందీప్ జిల్లా రాజనర్సు, తోడేటి సాయికుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా పుష్పలత

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలిగా మండలానికి చెందిన తీగల పుష్పలత గౌడ్ బుధవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత నియమాక ఉత్తర్వులను అందజేశారు.రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ సూచన,ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ నేతృత్వంలో ఉత్తర్వులను అందజేశారు. తన నియమాకానికి సహాకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు,మాజీ ప్రజాప్రతినిధులకు పేరు పేరున తీగల పుష్పలత కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యారెడ్డి,ముత్యం భాగ్యలక్ష్మీ ౹,గడ్డమీది నాగలక్ష్మీ ౹, అనంతారం గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ , వొల్లాల వెంకటేశం, బడుగు లింగం, చిట్టి రాంరెడ్డి, చొప్పరి అశోక్, ఆది మల్లయ్య, గడ్డమీది సాయితిలక్, మండల మహిళ కమిటీ సభ్యులు తో పాటుగా గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# బిజెపి పై ఒత్తిడి తేవడం సిగ్గు చేటు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: ఎన్నికల్లో రిజర్వేషన్ ఖరారు చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని, అయినప్పటికీ 42!! బీసీ రిజర్వేషన్ కోసం బిజెపి పై ఒత్తిడి తేవడం సిగ్గుచేటు అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆరోపించారు. బుధవారం అయన సిరిసిల్లలో మాట్లాడుతూమతపరమైన రిజర్వేషన్లు ఇవ్వరాదని సుప్రీంకోర్టు తీర్మానం ఉన్నప్పటికీ కాంగ్రెస్ వాళ్లు బీసీ రిజర్వేషన్లు ముందుకు తీసుకువచ్చి బిజెపిని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాల్సిన బీసీ రిజర్వేషన్ 42!! ఎందుకు అమలు చేయడం లేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు 243 ఆర్టికల్ ప్రకారం అమెండ్మెంట్ 73 ,74 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలే రిజర్వేషన్ ఖరారు చేసుకోవచ్చని అయినప్పటికీ జంతర్మంతర్ వద్ద ఎందుకు ధర్నాకు దిగారో సమాధానం చెప్పాలన్నారు. 12 శాతం ఉన్న ముస్లింలకు 10 శాత రిజర్వేషన్ ఎందుకు కల్పించాలో చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై ప్రేమే ఉంటే బీసీ విద్యార్థులకు రావాల్సిన 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు జంతర్మంతర్ వద్ద ధర్నాలకు దిగడం సిగ్గుచేటన్నారు.విధంగా ప్రజలు బొంద పెట్టారో రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీని అదే రకంగా బొంద పెడుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు దుమల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు

*గంభీరావుపేట: ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండలం సముద్రం లింగాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారము తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలు పిల్లలకు ఎంతో ఆరోగ్యమని ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలే పట్టాలని దాంతో పిల్లలు మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారని వివరించారు. తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని బాలింతలు, గర్భిణీలకు పోషక ఆహారాన్ని అందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మోతే కనకతార, త్రివేణి, ఆశా వర్కర్లు లావణ్య, స్వప్నలతో పాటు తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధనకు అనునిత్యం పరితపించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలు బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట జయశంకర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సాధనకు చేసిన కృషిని కొనియాడారు. అదేవిధంగా రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలతో పాటు పలు కార్యాలయాల లో జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత జాబితా భూములను రిజిస్ట్రేషన్ చేస్తే కఠిన చర్యలు

**భూముల జాబితాను నవీకరించాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:




నిషేధిత భూముల జాబితా భూములను రిజిస్ట్రేషన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ భూముల జాబితాను నవీకరించాలని, రెవిన్యూ, రిజిస్ట్రేషన్, మునిసిపల్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కలెకరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, తహసిల్దార్లు, మునిసిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరపాలని ఆదేశించారు.ప్రతి నిషేధిత జాబితా సర్వే నెంబర్లను క్రోడీకరించి,నవీకరించిన సమగ్ర జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.అన్ని శాఖల అధికారుల వద్ద నవీకరించిన నిషేధిత భూముల జాబితా ఉండాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు నిర్ణయించాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇంటి నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయాల్సి వస్తే సంబంధిత నిర్దిష్ట డాక్యుమెంట్లతో పాటు మునిసిపల్ లేదా గ్రామపంచాయతీ నుండి ఎన్‌ఓసి తీసుకోవాలని ఆదేశించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములు, ప్రభుత్వ స్థలాలు రిజిస్ట్రేషన్ చేయడం వల్ల కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల ముందు నిషేధిత జాబితా సర్వేనెంబర్ లను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు భూములు కొనుగోలు చేసే ముందు ఆ భూములు నిషేధిత జాబితాలో ఉన్నవో లేవో పరిశీలించుకోవాలని, ఎలాంటి సమస్యలు లేని భూములనే కొనుగోలు చేయాలని సూచించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలు పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, రిజిస్ట్రేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికా రులు పాల్గొన్నారు.

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి: వన్ టౌన్ పరిధిలో కార్డాన్ అండ్ సెర్చ్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




నగరం లోని గాయత్రి నగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో బుధవారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు అడిషనల్ డీసీపీ వెంకటరమణ తెలిపారు.ఈ తనిఖీలలో మొత్తం 87 వాహనాలను తనిఖీ చేయగా, సరైన ధ్రువపత్రాలు లేని 25 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 24 బైకులు, ఒక కారు ఉన్నాయి. అలాగే, నంబర్ ప్లేట్లు లేని 8 వాహనాలకు, ఒకే నంబర్ ప్లేట్ ఉన్న 25 వాహనాలకు, ఇతర నిబంధనల ఉల్లంఘనల కారణంగా 27 వాహనాలకు జరిమానా విధించారు.ఈ సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజలకు, విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.సైబర్ నేరాలు జరిగిన వెంటనే 1930కు కాల్ చేయడం ద్వారా పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందవచ్చని పోలీసులు వివరించారు.మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకం చట్టరీత్యా నేరం అని స్పష్టం చేస్తూ, వాటి దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. షీ టీమ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ, సోషల్ మీడియాలో జరిగే మోసాలపై అమ్మాయిలను హెచ్చరించారు. అపరిచితులకు ఫోటోలు పంపవద్దని, వేధింపులకు గురైతే భయపడకుండా ధైర్యంగా షీ టీమ్‌ను ఆశ్రయించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. అటువంటి సమాచారం ఉంటే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, సృజన్ రెడ్డి, సదన్ కుమార్, శ్రీలత, పుల్లయ్య, సహా దాదాపు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, 300 మంది స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

# బండి సంజయ్ పుట్టినరోజు కానుకగా విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్, రేకొండ, బొమ్మనపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుచున్న విద్యార్థులకు ఎంపీ బండి సంజయ్ పుట్టినరోజు కానుకగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం బుధవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్,చిగురుమామిడి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ పాల్గొన్నారు.వీరు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని నరేంద్ర మోడీ కానుకగా చిగురుమామిడి మండలం లోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ చేయడం పై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు

# డివైడర్ దూకి.. కారును డీ కొట్టిన కారు

తిమ్మాపూర్,ప్రభాత వార్త :






డివైడర్ దూకి ఎదురుగా వచ్చి మరో కారును ఢీ కొనడంతో కారులోని మహిళకు గాయాలయ్యాయి. కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. స్థానికుల వివరాల ప్రకారం వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డి ఆయన భార్య మాధవి పిల్లలతో కలిసి బుధవారం సాయంత్రం హైదరాబాద్ వెళ్తున్నారు. ఈ క్రమంలో రామకృష్ణ కాలనీ స్టేజీ సమీపంలో చిగురుమామిడి మండలానికి చెందిన కారు కరీంనగర్ వెళ్తూ అదుపుతప్పి డివైడర్ను ఢీకొని ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో మాధవికి గాయాలయ్యాయి. ప్రమాదం జరగడంతో వెనుక వచ్చిన బస్సు నిలుపుగా బస్సు వెనక ఉన్న మినీ గూడ్స్ ట్రక్కును వేగంగా వచ్చిన మరో మినీ గూడ్స్ ట్రక్ డీ కొట్టడంతో బస్సు, రెండు మినీ ట్రక్కులు ఒకదానికి ఒకటి ఇరుక్కుపోయి. దీంతో వాహనాలు వెళ్లలేని స్థితిలో కిలోమీటర్ మేర ట్రాఫిక్ స్తంభించింది. స్థానికులు 108లో గాయపడ్డ మాధవిని ఆసుపత్రికి తరలించారు. బ్లూకోల్ట్ సిబ్బంది సురేష్, రవి చేరుకొని అతికష్టం మీద ట్రాఫిక్ క్లియర్ చేశారు. ప్రమాదం జరిగిన విషయం వెంటనే సమాచారం అందించిన టోల్ ప్లాజా సిబ్బంది నిరక్ష యంగా వ్యవహరించారని స్థానిక యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సిసిఎస్ పోలీసులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలో అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న అంతర్గాం గ్రామానికి చెందిన ఎల్లెశ్వర్ ఫణీంద్రను బస్ డిపో దగ్గర ఈవీఎం వెనకాల అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 105 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్న సిసిఎస్ పోలీసులు సీఐ శ్రీనివాస్ కానిస్టేబుల్ అఫ్రోజ్ వినోద్ రమేష్ సాజిద్ అనంతరం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు



# శ్రీచైతన్యలో ఫ్రెషర్స్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



శ్రీచైతన్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు,రెండవ సంవత్సర విద్యార్థులు ఘనంగా ఆటపాటలతో బుధవారం స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.. క్రమశిక్షణ, భాద్యతయుతమైన చదువు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు రాబోయే పోటీ ప్రపంచానికి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకొని అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీచైతన్య విద్యాసంస్థలు కొనసాగుతున్నాయని తెలిపారు. శ్రీచైతన్య గ్రూఫ్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్ గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తున్నామని తెలిపారు. పటిష్టమైన ప్రణాళికలతో పాటు నిరంతర పర్యవేక్షణ,అధ్యాపకుల అత్యుత్తమ బోధన కళాశాలలో ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో శ్రీచైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్ మోహన్ రెడ్డి,జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, రాధాక్రిష్ణ, మోహన్ రావు,ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిల్లీలో బీసీల ధర్నా లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:




స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ ఉపాధి కల్పన రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ ధర్నాలో మానకొం డూరు నియోజకవర్గం నుండి బీసీ నాయకులు భారీగా ఢిల్లీకి తరలి వెళ్లే ధర్నాలు పాల్గొన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు మేరకు నియోజకవర్గం నుంచి బీసీ నాయకులు ధర్నాకు తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మారెడ్డితోపాటు పోతుగంటి శ్రీనివాస్, తమ్మనవేణి రాముల యాదవ్, కానిగంటి మల్లికార్జున్, బుర్ర తిరుపతి గౌడ్, వాసాల తిరుపతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణిలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని 2డెరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు స్వప్న మహేష్ హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉద్యమ స్ఫూర్తి, గ్రామీణ అభివృద్ధిపై అవగాహన పెంపొందించేలా జయశంకర్ జీవితం, సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

## తల్లిపాలతో రోగ నిరోధక శక్తి :పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని.. పుట్టిన శిశువుకు తప్పనిసరిగా గంటలోపు ముర్రుపాలు తాగించాలని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్మెడ వైద్య కళాశాల విద్యార్థులు తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు, గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వేసిన నాటకం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణులు, తల్లులను ఉద్దేశించి మాట్లాడారు. శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏ స్కానింగ్ ఎప్పుడు చేస్తారో, ఏ వ్యాక్సిన్ ఎప్పుడు ఇస్తారో అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. శిశువుకు తప్పనిసరిగా ఏడాది పాటు పాలు ఇవ్వాలని తల్లులకు సూచించారు. మూఢనమ్మకాలకు దూరం ఉండి వైద్యుల సూచనలు పాటించాలన్నారు. అనంతరం పలువురు బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, జిల్లా సంక్షేమఅధికారి సరస్వతి, ఆర్ఎంవో నవీన, సనా, సిడిపిఓ సబిత తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:





విద్యార్థులు కష్టపడి విజయం సాధించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డి, అడ్మిన్ డిసిపి వెంకటరమణ, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి లు అన్నారు. డివైఎస్ఓ శ్రీనివాస్, అబ్జర్వర్ పద్మారావు, రాష్ట్ర జిల్లా ప్రతినిధులతో కలిసి బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఇ)లో నిర్వహించినటువంటి క్లస్టర్ సెవెన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ బాలికల టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ వారు ప్రారంభించారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి జ్యోతిని వెలిగించి, పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమంతప్పకుండా ఆసక్తిని పెంపొందించుకొని సరియైన పద్ధతిలో కష్టపడి విజయాన్ని సాధించాలని కోరారు. తల్లిదండ్రులు ఏర్పరచుకున్న ఆశయాలను, సొంతంగా ఏర్పాటు చేసుకున్నటువంటి లక్ష్యాలను సాధించడానికి పోటీపడి విజయం సాధించి సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని వారు సూచించారు. భారత దేశంలో దీపమాలిక్, పారా ఒలంపిక్ అథ్లెట్, సాధించిన విజయం స్ఫూర్తి నింపిందన్నారు. ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని చెప్పడం లో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. దీప్తి తెలంగాణ రాష్ట్ర క్రీడా రంగానికి బ్రాండ్ అంబాసిడర్ గా కొనసాగడం శుభపరిణామం, ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థులు అవకాశాలను సకాలంలో సద్వినియోగం చేసుకొని సామర్థ్యాన్ని ప్రదర్శించి విజయం సాధించాలని కోరారు. పరాజయం పాలైన మాత్రాన నిరుత్సాహానికి గురి కావద్దని పరాజయం నుండే విజయం సాధించాలని సూచించారు. లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే ప్రణాళికలను చక్కగా అమలు పరిచి విజయం సాధిస్తూ ఉండాలని వారు కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు క్రీడారంగంలో విశిష్టమైనటువంటి అవకాశాలు కల్పించడం చాలా గొప్ప విషయమన్నారు. ఇతర విద్యాసంస్థలకు మార్గదర్శకమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సీబీఎస్ఇ కి గొప్ప అవకాశం అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేని వారు చెప్పారు. క్రీడారంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని వారు క్రీడారంగంలో రాణించే వారికి వివిధ విభాగాల్లో ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. టోర్నమెంట్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 35 పాఠశాలల నుండి సుమారు 2500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అభాగ్యులను,మతిస్థిమితం లేని వారిని గుర్తించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ఉండే అనాథలు, అభాగ్యులు, మతి స్థిమితం లేని వారిని, కుటుంబ సభ్యులకు దూరమైన వారిని గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి కలెక్టర్ పమేలా సత్పతి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. వారిని హైదరాబాద్ లోని ఎన్జీవోలకు అప్పగించాలన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పోలీస్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలాంటి వ్యక్తుల నుంచి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రాత్రిళ్ళు రోడ్లపై తిరగకుండా వారికి తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేయాలన్నారు. వారి వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి అప్పగించాలన్నారు. అనాథలను వారికి అండగా నిలిచే ఎన్జీవోలకు అప్పగించి బాగోగులు చూడాలని సూచించారు. సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, సీఐ రవీందర్, మెప్మా పీడీ వేణుమాధవ్ రెడ్డి, డీడబ్ల్యుఓ కార్యాలయ సిబ్బంది, వీబీ ఫౌండేషన్ నిర్వాహకుడు వీరమాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## పారమితలో విద్యార్థుల హౌస్ ల ప్రారంభోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:




కరీంనగర్ మంకమ్మతోట లోని పారమిత ఉన్నత పాఠశాలలో విధ్యార్థుల హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను పాఠశాలల అధినేత డా ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి బుధవారం ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణలో భాగంగా మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాల విధ్యార్థులను చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో గ్రూపులుగా విభజించారు. హౌస్ ల ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా పాఠశాలల అధినేత ప్రారంభించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన కవాతు, పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఈ సంధర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి విద్యాసంవత్సరం విద్యార్థులు చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో హౌస్ లు (బృందాలు) గా ఏర్పడి విద్యా విషయాలలో గాని , ఆటలు పాటల విషయాలలో గాని, సాంస్కృతిక అంశాలలోగాని పోటీపడం జరుగుతుందన్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు ఏర్పరచుకుని వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటారనీ తెలిపారు. ఈ సంధర్భంగా హౌస్ లకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి చిన్నారులలో ఆత్మవిశ్వాసాన్ని కల్పించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, టి.యస్.వి.రమణ, వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## హరీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి న్యాలం హరీష్ ఇటీవలే కరెంట్ షాక్ తగిలి ఆకస్మికంగా మరణించారు మృతుడి కుటుంబానికి సంఘం నుంచి తన వాటాధనం 25000 రూపాయలు అధ్యక్షుడు దోనపాటి కోమాల్‌రెడ్డి ఆధ్వర్యంలో న్యాలం అంజయ్య కు అందజేశారు. పోరండ్ల సొసైటి డైరెక్టర్ సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు గంకిడి సత్యనారాయణరెడ్డి స్వంతంగా 2000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వీరేందర్ మాజీ గౌరవ అధ్యక్షులు గంకిడి సత్యనారాయణ రెడ్డి, వెల్పుల మల్లయ్య, మాధన శ్రీహరి, వెంకటనర్సయ్య, పైడిపల్లి అయిలయ్య, గడ్డి అయిలయ్య, చెప్పాల శ్రీనివాస్, నాయిని కొంరయ్య, కేతిరెడ్డి రాజిరెడ్డి, బాబులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం నగరంలోని మదీనా కాంప్లెక్స్ లో ఉన్న ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవిన్యూ), అశ్విని తానాజీ వాకాడే (స్థానిక సంస్థలు), నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఇఓ చైతన్య జైనీ, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్ని మండల కార్యదర్శి పిట్టల సమ్మె ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి వార్డు మెంబర్ పాటు సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాలకు పోటీలో ఉండాలన్నారు. తేదీ 19 ఆగస్టు రోజున రంగారెడ్డి జిల్లా లో జరిగే రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నారు ఈ సభను మండలంలోని అన్ని గ్రామాల చెందిన పార్టీ కార్యకర్తలు రైతు కూలీలు సంఘం కార్యకర్తలు బిల్లింగ్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి బాదుల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బిల్డింగ్ సంఘం నాయకులు రేగుల కుమార్ ఆరెల్లి తిరుపతి జిల్లా నాయకులు గోదారి లక్ష్మణ్ ఆడితం రమేష్ ఎలకపల్లి సమ్మయ్య దేవనూరి కొమురయ్య రెడ్డి సంపతు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## జమ్మికుంటలో ముంపు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమీషనర్..అయాజ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ప్రతియేట జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, కృష్ణకాలనీ, పిట్టలవాడలలో అకస్మాత్తుగా కురిసే భారీ వర్షాల వల్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు నీట మునుగుతుండడంతో ప్రజలు ఆందోళనతో పాటు అపారమైన ఆస్తినష్టం జరుగుతుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు మొరపెట్టుకుంటుండడంతో బుధవారం జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో సుడిగాలిలా పర్యటించారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన మాజీ వార్డు కౌన్సిలర్ తూడి రవిచందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హౌసింగ్ బోర్డు కాలనీలలో నాలాలపై అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు జారీ చేయనున్నట్లు కమీషనర్ వెల్లడించారు. నాలాలపై అక్రమ కట్టడాలు నిర్మించడం వల్లనే వరద నీరు సక్రమంగా బయటకు వెళ్లిపోక, కాలనీ ముంపుకు గురవుతుందని, అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని కమీషనర్ తేల్చిచెప్పారు. అదే విధంగా అంబేద్కర్ కాలనీలో నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను కమీషనర్, సిబ్బంది పరిశీలించి, చేపట్టివల్సిన చర్యలపై సిబ్బందిని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిదిలో వినాయక చవితి పండుగ సమీపిస్తున్న తరుణంలో వినాయక



నిమజ్జనం పనులకు విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాలను కమీషనర్ అయాజ్ పరిశీలించారు. వినాయక నవరాత్రులలో పట్టణంలోని పరిసర ప్రాంతాలలోని వినాయక విగ్రహాల సంఖ్యను బట్టి నిమజ్జన ప్రాంతానికి వెళ్లే రహదారులను, క్రేన్లను ఆయన అంచనాలు వేసారు. ముందస్తుగా హౌసింగ్‌బోర్డు ప్రాంతం నీట మునగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కమీషనర్ అయాజ్ కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మేనేజర్ జి రాజిరెడ్డి, ఎఈలు నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, దీపిక, సానిటరీ ఇన్స్‌పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకి అమృతం లాంటివి

-- హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా పాలిచ్చే తల్లులకి, గర్భవతులకు తల్లి పాల ప్రాముఖ్యత పై హెల్త్ ఎడ్యుకేటర్ ఎ. మోహన్ రెడ్డి ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకి సంజీవని, అమృతం లాంటివని అన్నారు. చంటి పిల్లలకి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలను మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత అనుబంధ ఆహారం ఇస్తూ తల్లి పాలను రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు ఇవ్వాలని, తల్లులకు, గర్భవతులకు అవగాహన కల్పించారు. తల్లి పాలలో అనేక రకాల పోషకాలు వుంటాయని, తల్లిపాల వలన బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, న్యూమోనియా, నీళ్ల విరోచనాలు, ఊబకాయం, అలర్జీలు రాకుండా కాపాడుతాయని తెలిపారు. తల్లిబిడ్డల మధ్య ప్రేమ, అనుబంధం పెరుగుతుందని, తల్లులకు తెలిపారు. అదే విధంగా తల్లులకు గర్భశాయ, రొమ్ము క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయని అన్నారు. తల్లులలో మధుమేహం, అధిక బరువు, మానసిక ఒత్తిడి రాకుండా కాపాడుతాయని, వెంటనే గర్భం రాకుండా తాత్కాలిక కుటుంబ నియంత్రణ విధానంగా పని చేస్తుందని, పాలిచ్చే తల్లులకు, గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యునాని డాక్టర్ మౌనిక, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పంచాయతీ సెక్రటరి రాము, ఫార్మసీ ఆఫీసర్ రాజశ్రీధర్ రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయి కుమార్, ఏఎన్ఎం రమ, అంగన్ వాడి టీచర్లు రేష్మ, హజరత్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, రాజు, ప్రధానోపాధ్యాయులు సుమలత, మణి, మల్లేశ్వరి, రమ, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి కోసం నిరుపేద కుటుంబం ఎదురుచూపులు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లె గ్రామపంచాయతి పరిధిలో గల రంగమ్మపల్లి గ్రామానికి చెందిన సాడువా పద్మ – స్వామి లది నిరుపేద కుటుంబం. వీరికి ఒక కుమారుడు, వీరు గత కొన్ని



సంవత్సరాలుగా కూలీనాలీ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వీరికి ఇల్లు కేటాయించబడలేదు. ఈ సందర్భంగా సాడువా పద్మ దంపతులు మీడియాతో తమ గోడును వెలబుచ్చుకున్నారు. ప్రభుత్వాలు మారిన పూరిగుడిసెలో ఉంటున్న మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేడని, నిరుపేదలైన మాకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుందని, రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు తమవని, పూరి గుడిసెలో ప్లాస్టిక్ కవర్ కప్పుకొని జీవిస్తున్నామని, చీకటి పడితే విష సర్పాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అన్ని అర్హతలు ఉన్న మాకు ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఇల్లు మంజూరు చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

## సాంఘిక సంక్షేమ, గురుకుల బాలుర పాఠశాలలో వైద్య శిబిరం



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇందులో జ్వరంతో బాధపడుతున్న ఆరుగురికి రక్తపూతలు సేకరించి వ్యాధి నిర్ధారణకి ల్యాబ్ కు పంపించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలురకు డాక్టర్ ఫర్హానుద్దీన్ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను బయటి తిను బండారాల జోలికి వెళ్ళవద్దని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లచ్చయ్య, వైస్ ప్రిన్సిపాల్ జే. రామ్ సింగ్, డాక్టర్ శ్రీధరచారి, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు రహీమున్నీసా, శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సిఐ కి వినతి పత్రం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా నడుపుతున్న బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఎక్సైజ్ సిఐ కి పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లోని వైన్ షాపుల నుంచి యథేచ్ఛగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా అవుతోందని, దీనిపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా), పిడిఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఎక్సైజ్ సిఐకి వినతి పత్రం





అందజేశారు. అధిక ధరలు, నాణ్యతలేని ఆహారం, బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్ళలో గంటల తరబడి మద్యం సేవిస్తూ అమ్మకాలు జరుగుతున్నాయని, దీనివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం అమ్ముతూ ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారని, అంతేకాకుండా నాణ్యతలేని తినుబండారాలు అమ్మి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నారని ఆరోపించారు. బెల్ట్ షాపులను నడుపుతున్న వైన్ షాపుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, వారి లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలని ఆయన ఎక్సైజ్ శాఖను డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపుల యజమానుల పైనా, వాటి నిర్వాహకుల పైనా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బెల్ట్ షాపుల దందాపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అంగిడి కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి వేడుకలను బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఎక్కేటి సంజీవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన విప్లవ కవి, గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని, తెలంగాణ చైతన్యానికి ప్రత్యేక గద్దర్ అన్నా అని, అణగారిన వర్గాల పోరాట స్ఫూర్తిగా పాట రూపంలో వేలుగొందిన గొప్ప మహనీయుడు గద్దర్ అన్న అని అన్నారు. ఆనాటి ఉద్యమ కాలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులకు అనుకూలంగా ప్రజలను ఉద్యమం దిశగా చైతన్యం చేసే దిశగా, రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన వ్యూహాలను, ఎత్తుగడలను అమలు చేసే దిశగా మలి దశ ఉద్యమ పోరాటంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన స్ఫూర్తి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూడేళ్ల కుమార స్వామి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు రావుల రాజాబాబు, రాజీరు, రాజయ్య, సమ్మిరెడ్డి, మల్లారెడ్డి, వైకుంఠం, సారయ్య, బూమ్ రెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.





## జయశంకర్ జయంతి వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో బాబు ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపిడివో బాబు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషిని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఏపిఓ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2 లో 20వ రక్షణ త్రైపాక్షిక సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2లో ఎన్‌సిఓఎ క్లబ్‌లో 20వ రక్షణ త్రైపాక్షిక సమీక్షా సమావేశం బుధవారం జరిగింది. డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి. సూర్యనారాయణ ఈ సమీక్షకు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్. నాగేశ్వర్‌రావు, (ఎలక్ట్రికల్)రాజ్‌కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గని ప్రమాదాలలో మరణించిన వారికి మోనం పాటించారు. అనంతరం రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. తదనంతరం ఏరియా సేఫ్టీ అధికారి ఎస్. సంతోష్ కుమార్ గత 19 వ రక్షణ సమావేశ మినిట్స్‌పై, ఏరియాలో రక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి, ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల పై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్‌లు, అన్ని గనుల మేనేజర్లు, రక్షణ అధికారులు రక్షణపై చర్చించారు. ఈసమావేశంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, జిఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్, డిడిఎంఎస్‌లు రాజీవ్ ఓం ప్రకాష్ వర్మ, కనకం ప్రేమ్ కుమార్, కమల్‌చౌదరీ, జిఎంలు బి. వెంకటయ్య, ఎస్. మధుసూదన్, కె. శ్రీనివాస్‌రెడ్డి, సిఎంఓఎఐ జనరల్ సెక్రటరీ పి. నర్సింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గనుల యొక్క పనితీరు, రక్షణ పై తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరించారు. జియం కమిటి సభ్యులు రక్షణ విషయంలో ఏమి చేయలో సూచించారు. అనంతరం డిఎంఎస్, డిడిఎంఎస్‌లు మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలని అందుకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. భూగర్భ గనులలోని వివిధ విభాగాలపైన సీనియర్ ఉద్యోగులు కొత్త ఉద్యోగులకు మెళకువలు నేర్పించాలని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ అన్నారు. సింగరేణి లో జీరో ప్రమాదాలే లక్ష్యంగా ప్రతిఒక్కరు పని చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమములో అఫిషియేటింగ్ ఎస్ఓటు జిఎం, ఏరియా సేఫ్టి అధికారి ఎస్. సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, ఓసిపి3 ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, వకీల్ పల్లి ఏజెంట్ ఏ. నెహ్రూ, డిజిఎం పర్సనెల్, అధికార ప్రతినిధి పి. అరవింద్ రావ్, ఓసిపి3 ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, మెడికల్ సూపరింటెండెంట్ డా. మహిపాల్, మేనేజర్లు భారత్ కుమార్, రవికిరణ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డిప్యూటి పర్సనల్ మేనేజర్లు వేణు గోపాల్, వంశీధర్, సంక్షేమాధికారులు సాయికృష్ణ, నరేష్ తదితరు లు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## యూనిఫాం డ్రెస్ మెటీరియల్స్ పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ సెక్టార్ 2లో పని చేస్తున్న ఉద్యోగులకు సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు బుధవారం యూనిఫాం డ్రెస్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ డిజిఎం వరప్రసాద్, గుర్తింపు సంఘం ఎఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ యూనిఫారంని తప్పనిసరిగా ధరించి విధులకు హజరు కావాలని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సివిల్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తేవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ వసంత్ కుమార్, సూపర్వైజర్ యుగంధర్ రెడ్డి, సూపరింటెండెంట్ ప్రవీణ్, వర్క్ ఇన్స్పెక్టర్ పూజారి శ్రీనివాస్, ఎఐటియుసి నాయకులు బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, మేకల లింగయ్య, సమ్మయ్య, సతీష్, మహేష్, మల్చూర్, దోరగండ్ల మల్లయ్య ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ఇన్‌చార్జ్ అడ్మిన్ ఎసిపి మల్లారెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని రామగుండం పోలీసు కమీషనరేట్ కార్యాలయం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి అడ్మిన్, ఎసిపి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం 1969లో తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమంలో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు చంద్ర శేఖర్ గౌడ్, భీమేష్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, దామోదర్, మల్లేషం, వామన్ మూర్తి, సూపరింటెండెంట్‌లు ఇంద్ర సేనా రెడ్డి, సందీప్, సంధ్య, సిసి హరీష్, సిపిఓ సిబ్బంది, వింగ్స్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఓబిసి ధర్నా లో పెద్దపల్లి కాంగ్రెస్ శ్రేణులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం హామీలో భాగంగా 42శాతం బిసిల రిజర్వేషన్ల సాధనకై న్యూఢిల్లీలో బుధవారం జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నాలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఓబిసి నాయకుడు తాడూరి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఓబిసి శ్రేణులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఓబీసీలపై చిత్తశుద్ధి లేని రాజకీయాలు నడుపుతున్నారని, ఈ పార్టీలు ఓబీసీలకు మద్దతుగా నిలవకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ ధర్నాలో జిల్లాకు చెందిన పెద్దపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ కోఆర్డినేటర్ కొండి సతీష్, కందుల సదయ్య, ఎం.కొమురయ్య, చందు సమ్మయ్య తదితరులున్నారు.

## అంగన్‌వాడీలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం గర్భిణులకు శ్రీమంతం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం అర్బన్ ప్రాజెక్ట్ పరిధి జనగామ సెక్టార్‌లోని తారకరామనగర్ 1 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు శ్రీమంతం చేశారు. ముఖ్య అతిథిగా సూపర్ వైజర్ సరస్వతీ హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేయించి, అక్షరాలు దిద్దించారు. అదేవిధంగా గర్భిణులకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పి.రమాదేవి, ఎస్.రజిత, పి.రజిత, బి.విజయలక్ష్మి, ఎ.స్వప్నారాణి, ఎన్.రాజమణి, ఆయాలు పి.పద్మ, జి.అనిత, ఆర్.పద్మ, ఆర్.స్వరూప, టి.రమణ తదితరులున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ కార్పొరేషన్ 11వ డివిజన్‌లో భగత్‌నగర్, కృష్ణనగర్ ఏరియా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శారద, షమీం తదితరులున్నారు.

## గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందజేత

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వద్ద గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి ఆధ్వర్యంలో సేఫ్టీ మోకులా ట్రైనింగు నిర్వహించి ట్రైనింగ్ తీసుకున్న గీత కార్మికులకు సేఫ్టీ మోకుల కిట్లను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి , సంఘం అధ్యక్షులు నాగపూర్ రవి ట్రేనర్స్ జాగిరి అంజి గౌడ్, వెంకటేష్ గౌడ్ అనంతరం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన నాగపురి రవిని గౌడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,


మండల పరిధిలోని ఆర్నకొండ రుక్మాపూర్ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి నివాళు లర్పించారు అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను కొనియాడారు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారు వరంగల్ జిల్లాలోని ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో 1934 సంవత్సరం ఆగస్టు6 తారీఖున జన్మించారని తండ్రి లక్ష్మీ కాంతరావు తల్లి మహాలక్ష్మి అని విద్యార్థులకు తెలియ జేశారు ఆయన బనారస్ హిందూ విశ్వవిద్యాలయాలలో ఆర్థిక శాస్త్రంలో పట్టా పొందారని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్గా పనిచేశారని అధ్యాపకుడిగా అనేక విశ్వవిద్యాలయాలలో ఆచార్యులుగా పని చేశారని తెలియజేశారు ఆయన తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తయని



తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జరిగిన అనేక ఉద్యమాలలో ఆయన సలహాదారుడుగా ఉద్యమకారుడిగా పనిచేశారని ఒక బ్రహ్మచారిగా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన జీవితాన్ని అంకితం చేశాడని ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు తెలియజేశారు ఇటి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య తెలుగు ఉపాధ్యాయులు బండపల్లి మల్లికార్జున్ గట్టు శ్రీవాణి సంగనభట్ల సురేందర్ మాధవరపు శారద సుంకే ఉమాదేవితదితరులు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించినఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా 320జి మొదటి ఉపగవర్నర్ మోర భద్రేశం పాల్గొని మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ద్వారా పేదలకు సేవ చేయడం మాత్రమే కాకుండా ఆరోగ్య పరమైన క్యాంపు లు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే ఈరోజు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని తెలిపారు... ఈ వైద్య శిబిరం లో 70 మంది కి పరీక్షలు నిర్వహించగా 30 మంది ఆపరేషన్స్ కి సెలెక్ట్ అవడం జరిగింది. కానీ 13 మంది ఈరోజు ఆపరేషన్ కొరకు రేకుర్తి ఆసుపత్రి కి వారి వాహనము లో తీసుకెళ్ళడం జరిగింది. మిగిలిన వారు ఈ వారం లో వెళ్తారు అని అధ్యక్షులు తొడుపునూరి సత్యనారాయణ తెలిపారు... ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, జోన్ చైర్మన్ చింతల రవి , సెక్రటరీ సిరిపురం రాజు, ప్రోగ్రాం చైర్మన్ మామిడి రాజేష్ పవార్ క్యాబినెట్ సభ్యులు, కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణ హరి, పెద్ది లక్ష్మికాంతం,తొడుపునూరి లక్ష్మయ్య, వల్లాల జగన్, దూస రాము, తాటిపెల్లి సందీప్, తాటి పెల్లి శివ కుమార్ , రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతా ప్రభాకర్ పాల్గొన్నారు...

## రాగంపేట గ్రామంలో అత్యధికంగా ఉపాధి హామీ పనులు..

### మాజీ ఎంపీటీసీ ఫోరం కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి మండలంలోని అత్యధికంగా ఉపాధి కూలీలకు పనులు కల్పించిన గ్రామంగా రాగంపేట నిలవడం పట్ల తాజా మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని రాగంపేట గ్రామంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ సందర్భంగా జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ రాగంపేటలో ఉపాధి కూలీలకు మోడీ ప్రభుత్వం 636 మంది కూలీలకు 33.80 లక్షల రూపాయలు ఆర్థిక సంవత్సరంలో వేతనాలుగా చెల్లించిందని ఇందుకు కృషి చేసిన ఉపాధి కూలీలకు, ఉపాధి హామీ సిబ్బందికి గ్రామ మండల స్థాయి అధికారులకు నాయకులకు కృష్ణారెడ్డి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ



కార్యదర్శి అనిల్ కుమార్, సామాజిక తనిఖీ సిబ్బంది మహేష్, సంతోష్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ ఫీల్డ్ సిబ్బంది, ఉపాధి హామీ సామాజిక తనిఖీ బృందం, గ్రామస్తులు బొమ్మరావెన నారాయణ, బొమ్మరవెన లచ్చయ్య, అడిగొప్పుల శంకరయ్య, నగునూరు రాయమల్లు, దీకొండ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

### గంగాధర ఎస్ ఐ. వంశీ కృష్ణ



**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ ఇంటర్మీడియట్ కళాశాలలో గంగాధర ఎస్సై వంశీకృష్ణ సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎస్సై వంశీ కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అవి ఏ విధంగా జరుగుతున్నాయో వివరించడం జరిగింది. వ్యాపారం !! పెట్టుబడి మోసం, పార్ట్‌టైమ్ ఉద్యోగ మోసాలు, గుర్తింపు దొంగతనం, అనధికార క్రెడిట్ కార్డ్ వినియోగం, రుణ మోసాలు, నకిలీ రుణ యాప్‌లు !! ఆర్థిక ఉచ్చులు ప్రకటన మోసాలు,ఆన్‌లైన్‌లో డెలివరీ చేయని వస్తువులు/సేవలు, ఆన్‌లైన్ భద్రతా చిట్కాలు డిజిటల్ ప్రపంచంలో మనల్ని మనం ఎలా రక్షించుకోవడం అనే విషయల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

చొప్పదండి ప్రభాత వార్త,




చొప్పదండి పట్టణంలోని గాంధీ నగర్ అంగన్వాడి లో తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేయగా చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ వెంకటస్వామి ఆసుపత్రి సూపర్వైజర్ జి శ్రీదేవి పాల్గొని మాట్లాడారు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు అంగన్వాడీలలో అందించే పౌష్టికాహారంలో పోషకాలు ఎక్కువగా ఉంటాయని తప్పకుండా ఈ ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయిని కదారి దేవమని ఆయా కళ్లెం లక్ష్మి ఆర్పి పద్మ ఆశ వర్కర్లు పాల్గొన్నారు

చొప్పదండి వార్త

## భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

### ఆర్డిఓ మహేశ్వర్



**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ సిబ్బంది త్వరగా పరిష్కరించాలని కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ సూచించారు ఈ మేరకు బుధవారం చొప్పదండి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన సంద ర్శించి మాట్లాడారు దరఖాస్తుల పరిష్కార వివరాలను వెంటనే వాటి స్థితి గతులను ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు తెలియజేయాలని సూచిం చారు ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని శవం లభ్యం

చొప్పదండి ప్రభాత వార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ శివారులో గల వ్యవసాయ బావిలో గుర్తుతెలియని పురుషుని శవము లబ్దమైనట్లు సీఐ ప్రదీప్ కుమార్ ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు బావి నుండి శవాన్ని వెలికి తీశామని అతని వయస్సు 40 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవచ్చని తెలిపారు అతని ఎడమ చేతికి ఓం సింబల్ గల ఆరంజ్ రంగు దారం ఉందని ఒంటిపై బిస్కెట్ రంగు చుక్క నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు ఆర్నకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు కేసు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు వివరాలు తెలిసినవారు పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు

## పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటిది



**మల్యాల, ప్రభాతవార్త** పుట్టిన బిడ్డకు తొలి రుచులను పరిచయం చేసేది తల్లిపాలేనని పోతారం పల్లె దవాఖాన డాక్టర్ ప్రకాష్ అన్నారు, తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మల్యాల మండలం పోతారంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ, తల్లిపాలు పుట్టిన బిడ్డకు ఇవ్వడం ఎంతో శ్రేష్టకరమని , తప్పనిసరిగా పుట్టిన బిడ్డకు తల్లిపాలను అందివ్వాలని బాలింతలకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏఎన్ఎం శైలజ రాణి, అంగన్ వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు

## మార్కెట్ యార్డులో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వ హించారు, ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి, డైరెక్టర్లు మారుతి ,స్వామి రెడ్డి కోటేష్ , మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు

# బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా కాలయాపన చేస్తోన్న కేంద్రం

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### - ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



బిసిలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి, కేంద్రానికి నివేదించామని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లును ఆమోదించకుండా కాలయాపన చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఢిల్లీ జంతర్‌మంతర్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలుకు న్యాయం కోరుతూ నిర్వహించిన కాంగ్రెస్ పోరుబాట మహాధర్నా సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బిల్లు ఆమోదించడంలో ఎందుకు ఆలస్యం చేస్తోందని అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ మా హక్కు అని, సాధించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. అసెంబ్లీలో బిసి బిల్లుకు మద్ధతు తెలిపిన రాష్ట్ర బిజెపి నేతలు ఢిల్లీలో యూటర్న్ తీసుకోవం పట్ల విప్ స్పందిస్తూ, బిజెపి నేతలు ఎవరి ఒత్తిడితో తమవైఖరిని మార్చుకున్నారు, వారి మౌనం బిసిలను నిరాశ పరిచిందని నిలదీశారు. బిసిల న్యాయ హక్కులను సాధించే వరకు కాంగ్రెస్ పార్టీ వెనక్కితగ్గదని అన్నారు.

# వేములవాడ వార్త

## బండపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

చందుర్తి ఆగస్టు 6 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు, తల్లిపాల వారోత్సవాలు భాగంగా ముర్రి పాల ప్రాముఖ్యతపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు, తల్లిపాల వల్ల కలిగే లాభాలు. పుట్టిన బిడ్డకు వెంటనే మర్రిపాలు ఇవ్వాలని. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు తల్లికి గల ప్రేమ అనుబంధం మొదలైన విషయాలపై అంగన్వాడి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు, అనంతరం చిన్నారులకు అక్షరబ్యాసం నిర్వహించారు, ఎమ్ ఎల్ హెచ్ పి నవ్య జ్యోతి గర్భిణీలకు బాలింతలకు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి. అనిల్ రావు ఉపాధ్యాయులు పద్మ. శైలజ, ఏఎన్ఎం వజ్ర, ఆశ కార్యకర్త వసంత. అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక.న్యాత పద్మ .గసకంటి రేణుక తల్లులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత

ప్రభాత వార్త కొనరావుపేట:



సీజనల్ వ్యాధులపట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ రజిత అన్నారుబుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల నేపథ్యంలో కేంద్రంలో తీసుకుంటున్న ముందు జాగ్రత్తలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ స్థాయిలో ఫీవర్ సర్వే నిర్వహించి, ప్రతి ఇంటినీ సందర్శించి వివరాలు నమోదు చేయాలని, అలాగే డ్రై డే లు పకడ్బందీగా నిర్వహించాలని ఆమె వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను స్వయంగా పరిశీలించిన డా.రజిత, సిబ్బంది పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అనిత, మండల వైద్యాధికారి డా. వేణుమాధవ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణమూర్తి, హెల్త్ అసిస్టెంట్ లింగం, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులు ముందస్తు అరెస్టు

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండల మధ్యాహ్న భోజన కార్మికులను కోనరావుపేట పోలీసులు బుధవారం ముందస్తు అరెస్ట్ చేశారు. మధ్యాహ్న భోజన సమస్యలను పరిష్కరించేందుకు సిఐటియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్తారన్న నేపథ్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటే ఎల్లారెడ్డి తో పాటు మధ్యాహ్న భోజన కార్మికులు బాలమని వసంత వెంకటలక్షి ్మ సత్యవ్వ లను పోలీసులు అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించమని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదని కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాలు ఆగవని అన్నారు.

## మర్రిగడ్డలో తల్లిపాల వారోత్సవాలు

చందుర్తి ఆగస్టు 6 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మర్రిగడ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు విజయ తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గర్భావతులకు, బాలింతలకు వివరించారు, తల్లిపాలతో పాటు ఆరోగ్య సంరక్షణ పై ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు రేణుక.జ్యోతి ఆశా కార్యకర్తలు మమత రేణుక గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## రుద్రంగిలో తల్లిపాల వారోత్సవాలు

### -అవగాహన కల్పించిన అంగన్వాడి ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బంది

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోనిబుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు, తల్లిపాల వారోత్సవాలు భాగంగా ముర్రుపాల ప్రాముఖ్యతపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు, తల్లిపాల వల్ల కలిగే లాభాలు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు ఇవ్వాలని, తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు తల్లికి గల ప్రేమ అనుబంధం మొదలైన విషయాలపై అంగన్వాడి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు, అనంతరం చిన్నారులకు అక్షరబ్యాసం నిర్వహించారు, ఎమ్ ఎల్ హెచ్ పి లక్షి ్మ ప్రసన్న, గర్భిణీలకు బాలింతలకు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు అంబటి సరిత, గడప జ్యోతి, శారద, కవిత, అనసూయ, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్త, తల్లులు పాల్గొన్నారు.

## నత్త నడకన కాజ్వే పనులు

### -ఇబ్బందుల్లో ప్రయాణికులు,విద్యార్థులు

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డులో నిర్మించే కాజ్వే నిర్మాణం కాంట్రాక్టర్ నిరక్ష ్యంతో నత్తనడక నడుస్తుందని జిల్లా బిజెపినాయకులు గొట్టె రామచంద్రం అన్నారు బుధవారం మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న కాజ్వే పనులను ఆయన పరిశీలించారు పనులు ప్రారంభించి 5 రోజులు అవుతున్న కాంట్రాక్టర్ నిమ్మకు నీరత్తే విధంగా పనులను జాప్యం చేస్తూ మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులకు విద్యార్థులకు ఇక్కట్లు కలిగిస్తున్నారని వెంటనే కాజ్వే నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని ఆర్ అండ్ బి అధికారులను కోరారు ఆయన వెంట మాజీ సర్పంచ్ జావాజి తిరుపతి గౌడ్ బిజెపి జిల్లా నాయకులు జింక వెంకటి తదితరులు పాల్గొన్నారు

## ముర్రిపాలు బిడ్డకు శ్రేయస్కరం

ప్రభాతవార్త కొనరావుపేట:

మురిపాలు పట్టిస్తే పుట్టిన బిడ్డకు ఆరోగ్యంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ కనక లక్షి ్మ అన్నారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో తల్లిపాలవారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని అన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డకు తల్లులకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అరుణ రమాదేవి చంద్రకళ ఆయాలు పిల్లలు తల్లులు పాల్గొన్నారు

## జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### -తహాసిల్దార్ శ్రీనివాస్

చందుర్తి ఆగస్టు 6 ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి తాహా సిల్దార్ శ్రీనివాస్ అన్నారు, చందుర్తి తాహాసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం కృషి చేసిన జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో ఉపతహసిల్దార్ శ్రీలత,ఆర్ఐలు శ్రీనివాస్,మహేందర్ కార్యాలయ సిబ్బంది కార్తీక్, రజని, హరీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

ప్రభాతవార్త కొనరావుపేట:



నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష ్యం అని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో లో వోల్టేజ్ సమ స్య తీర్చేందుకు 100కేవీ ఏ నూతన ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని లో వోల్టే సమస్య పరిష్కరిస్తామని రైతులకు నాణ్యమైన విద్య అందజేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలోసెస్ ఏఈ దివ్య, లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి కాంట్రాక్టర్ జీవన్ గౌడ్ రైతులు వంగపల్లి రాజు రాజిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీసీలపై కాంగ్రెస్ కి చిత్తశుద్ధి ఉంటే ముస్లిం రిజర్వేషన్లను తీసేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- ♦ కామారెడ్డిలో ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి ఎందుకు వెళ్లారు
- ♦ కర్ణాటక రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పరిస్థితిని సిఎం సిద్ధరామయ్యను అడగాలి
- ♦ కాంగ్రెస్ వైఫల్యాలన్నీ బీజేపీపై నెట్టే ప్రయత్నం
- ♦ కాంగ్రెస్ ఓబీసీలను బీజేపీకి దూరం చేయాలనే కుట్ర
- ♦ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



గోదావరిఖని, ప్రభాతవార్త:

బీసీలపై కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, 42శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లను తీసేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గోదావరిఖని లోని బల్మూరి అమరేందర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల విషయంలో ధర్నా చేపట్టారని, కామారెడ్డిలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఢిల్లీకి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సమయంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యని పిలిచారని, మరి కర్ణాటక రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పరిస్థితి గురించి రేవంత్ రెడ్డి సిద్దరామయ్యని అడగాలని అన్నారు. తెలంగాణ లోని కాంగ్రెస్ నాయకులు పదేపదే బీజేపీపై అభాండాలు వేస్తూ, తమ వైఫల్యాలన్నీ బీజేపీపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లపై బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు భేషరతుగా మద్దతు తెలిపారని, ఆ తర్వాత బిల్లు పాస్ అయి 6 నెలలు గడిచిందని, అంతకంటే ముందు స్థానిక సంస్థల, పంచాయతీల గడువు తీరి ఏడాది గడిచిపోయిందని, అయినా స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు ఇస్తామని ప్రయత్నం చేస్తోందని, దీంతో అస్కలెన బీసీలకు 42 నుంచి 32 శాతానికి పడిపోనున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటోందని, కానీ ఆ 42 శాతాల్లో 10 శాతం ముస్లింలను చేర్చి, బీసీ జాబితాలోకి మతపరమైన రిజర్వేషన్లను చొప్పించడం ద్వారా అస్కలెన బీసీలకు తీవ్ర



అన్యాయం చేస్తోందని అన్నారు. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ముస్లిం లకు ఇచ్చి, బీసీ రిజర్వేషన్లను కుదించిందని, దీనిపై కేసు ఇంకా కోర్టులో పెండిరగ్‌లో ఉందని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 శాతం రాజకీయ ముస్లిం రిజర్వేషన్లు పెంచి బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు రానివ్వకుండా కుట్ర చేస్తోంది. గతంలో హెచ్ఎంసిలో 50 బీసీ రిజర్వ్ డివిజన్లలో 35 పైగా సీటు ఎంఐఎం పార్టీ గెలిచిందని, దీంతో అస్కలెన బీసీలకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు 10 శాతం ముస్లిం రిజర్వేషన్ల గురించి చెప్పలేదని, ఆర్డినెన్స్ తీసుకువచ్చిన కాపీని బహిర్గతం చేయలేదని, ఇప్పుడు బీజేపీ కోఆపరేట్ చేయడం లేదని విమర్శిస్తున్నారని, ప్రధాని నరేంద్రమోదీ సమయం ఇవ్వడం లేదని మాట్లాడుతున్నారని, రేవంత్ రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్తే రాహుల్ గాంధీ ౨టెమ్ ఇవ్వలేదని, కాని ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఢిల్లీలో చేస్తున్నది మొత్తం డ్రామా అని అన్నారు. కాంగ్రెస్ ఓబీసీలను బీజేపీకి దూరం చేయాలనే కుట్ర చేస్తోందని, బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రధాని నరేంద్ర మోదీని ˇకన్వర్టెడ్ బీస్త్రీ అంటూ కాంగ్రెస్ నాయకులు విమర్శించడం దారుణమన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీ ప్రధానిని చేయలేదని, ఉమ్మడి ఏపీతోపాటు నేటి తెలంగాణలో ఒక్క బీసీ సీఎంను చేయలేదని, రాష్ట్ర కేబినెట్‌లో, నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని, మీరా బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం కేటాయించాలనుకోవడం. మతపరమైన బుజ్జగింపు రాజకీయమేనని, ఇది బీసీలకు అన్యాయం చేసే బిల్లు, ముస్లింలకు మాత్రమే మేలు చేసే బిల్లు అని అన్నారు. బీసీ రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశం కాంగ్రెస్‌కు లేదని, కాబట్టే ఢిల్లీకి పోయి, కేంద్రంపై నెపం నెట్టి, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ధర్నా పేరుతో నాటకమాడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఆసిఫాబాద్, మంచిర్యాల, కాగజ్ నగర్ ప్రాంతాల్లో రైతులకు పైసా లాభం లేదని, సాగునీరు రావడం లేదని అన్నారు. లక్షల కోట్ల ఖర్చుతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో తుమ్మిడిహట్టిలో ప్రాజెక్టు కట్టేందుకు నిర్ణయించి, దాని డిపిఆర్ కేంద్రానికి సమర్పిస్తే తప్పకుండా ప్రధానమంత్రి కృషి సించాయి యోజన నుంచి,.. నిధులు, రుణసాయం అందిస్తుందని, అప్పుడు ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ రూపొందించి సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, బిజెపి రాష్ట్ర నాయకులు గోమాస శ్రీనివాస్, ధర్మపురి, జక్కుల నరహరి తదితరులున్నారు.

# మంథని వార్త

## మల్లా రాజిరెడ్డి పై అరెస్ట్ వారెంట్ జారీ చేసిన కోర్టు

మంథని, ప్రభాతవార్త:



మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తన్న అలియాస్ మురళి అలియాస్ మీసన్న అలియాస్ మలోక్ అలియాస్ దేశ్ పాండే అలియాస్ లక్ష్మణ్ ను ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని చతిస్గడ్ రాష్ట్ర కాంకేర్ జిల్లా సెషన్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. బుధవారం కాంకేర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఆర్ కే సేతీయ, కానిస్టేబుల్ మనోహర్ లు స్థానిక పోలీసులతో కలిసి మల్లా రాజిరెడ్డి స్వగ్రామం శాస్త్రులపల్లి వెళ్లి ఆయన నివాసం లో ఎవరూ లేకపోవడంతో ఇంటికి నోటీసును అంటించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయానికి నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మల్లా రాజిరెడ్డి పై క్రైమ్ నెంబర్ 09/2025 ప్రకారం వివిధ సెక్షన్ల క్రింద కేసులు బీ ఎన్ ఎస్ 191(2), 191(3), 190, 109, బీ ఎన్ ఎస్ 25, 27,అంసెట్ 13, 38(2), 39(2) యూ ఏ పి ఏ, సెక్షన్ల క్రింద కేసులు నమోదయాయని, కాంకేర్ జిల్లా స్పెషల్ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసిందని వచ్చే నెల 11న కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావలసి ఉంటుందని వారు పేర్కొన్నారు.

## స్వర్ణకారసంఘం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు


మంథని,ప్రభాతవార్త:



ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను బుధవారం పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జయశంకర్ సార్ విజయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోదం పురం విజయకుమార్ జిల్లా నాయకులు పూసల బాలాజీ, సిరికొండ నాగన్న , గుంటూరు ప్రవీణ్ ,సంఘ నాయకులు మూగల ప్రకాష్ , బోనాల నరేందర్ కట్ట శ్రీనివాస్, స్వర్ణకార సభ్యులు పాల్గొన్నారు.

## బుద్దె సత్తన్న సేవలు చిరస్మరణీయం


రామగిరి,ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుడు, టీబీజీకేఎస్ నాయకుడు బుద్దె సత్యనారాయణ సేవలు చిరస్మరణీయమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ కొనియాడారు. బుద్దె సత్యనారాయణ 12వ వర్ధంతి సందర్భంగా బుధవారం సెంటినరీకాలనీ రాణిరుద్రమదేవి స్టేడియమ్ వద్ద ఉన్న బుద్దె సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో సింగరేణి కార్మికునిగా పనిచేస్తున్నప్పటికీ పూర్తి సమయం కేటాయించి ఉద్యమానికి ఈ ప్రాంతంలో ఊపు తెచ్చారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు కృషి చేసిన బుద్దె సత్తన్న తెలంగాణ కళ సాకారాన్ని చూడకపోవడం బాధాకరమన్నారు. బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శెంకేషి రవీందర్,బుద్దె ఉదయ్,రాజసంపత్, రాజన్న, ఓదెలు,భానుగౌడ్, రొడ్డ శ్రీనివాస్, చెల్కల జవహర్, శ్రీనివాస్ రెడ్డి ,వేగోలపు మల్లయ్య,దామెర శ్రీనివాస్,ఆసంతిరుపతి,బత్తినిప్రశాంత్,గిటుకు శ్రీనివాస్,మాచిడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంకేండ్ల లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి,మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి,మలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య,మాజీ మండల అధ్యక్షులు కొండపల్లి కృష్ణమూర్తి,యూత్ నాయకులు గుండు సాగర్,దాడి నరేష్,రామ్ చందర్,ఉప్పుల శ్రీనివాస్, నరసయ్య,రెడ్డిమల్ల దాసు, వెంకటేష్,మహిళా అధ్యక్షురాలు కొక్కుల వినోద,నల్లల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు .

## సెంటినరీకాలనీలో జయశంకర్ జయంతి వేడుకలు

రామగిరి , ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సెంటినరీకాలనీ అమరవీరుల స్తూపం వద్ద ప్రొ. జయశంకర్ 91వ జయంతి వేడుకలు బీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం జయశంకర్ సార్ సేవలను కొనియాడారు. బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, మాజీ ఎంపీటీసీలు ధర్మల రాజసంపత్, మేడగొని రాజన్న, మద్దెల ఓదెలు, వేగోలపు భానుగౌడ్, రొడ్డ శ్రీనివాస్, నాయకులు చెల్కల జవహర్, బుద్దె ఉదయ్, శ్రీనివాస్ రెడ్డి వేగోలపు మల్లయ్య, దామెర శ్రీనివాస్, ఆసం తిరుపతి, బత్తిని ప్రశాంత్, గిటుకు శ్రీనివాస్, మాచిడి సమ్మయ్య, బండి శ్యామ్, పూర్ణచందర్, గంధం మల్లేష్, ఆసం రాము, బొంకూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల క్రయవిక్రయ రికార్డులను నమోదు చేయాలి

### -జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా ఆధార్ కార్డుతో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజు పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా, ఇతర ఎరువుల స్టాక్ వివరాలను, ఎరువుల సరఫరాపై ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రైతులకు సంబంధించిన భూమి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన ఎరువులు మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. రికార్డులు పరిశీలించి స్టాక్ ఎంత వచ్చింది, ఎంత సరఫరా చేసాం అన్నది తప్పనిసరి రికార్డ్ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించించారు. రైతులకు ఎవరికైనా ఎక్కువ మొత్తంలో ఎరువులు పంపిణీ చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బందిపై, వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, సంఘ సీఈవో మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నపేటలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మండల అధ్యక్షుడు గోస్కుల జెలెందర్ నేతృత్వం లో మండలం లోని మల్లన్నపేట లో బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జలంధర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్ నుండి జెడిపిటి సి వరకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిరక్ష ్యం చేస్తున్నదని పంట దిగుబడికి అవసరమయ్యే యూరియా కూడా అందించలేకపోతుందని యూరియా కొరత తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాళేశ్వరం నీటిని ఎత్తిపోసి చెరువులను ప్రాజెక్టులను నింపే అవకాశం ఉన్న నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ నీటిని సముద్రం పాలు చేస్తున్నరని ప్రభుత్వం రైతుల పట్ల నిరక్ష ్యం వహిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ గందే



వెంకట మాధవరావు, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ సర్పంచ్లు నేరెళ్ల గంగారెడ్డి, నల్ల శ్యామ్, మాజీ ఎంపిటిసిలు గోస్కుల రాజన్న, భీమ సత్యం, బిఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ కన్వీనర్ బోయపోతూ గంగాధర్, యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, నాయకులు కాన్పెల్లి హనుమన్లు, ఆవారి చందు, సిద్ధాంకి మల్లారెడ్డి, కూన రాజేందర్, కలకోట సత్యం, సల్లూరి శోభన్ గౌడ్, బండి విజయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్‌ది కీలక పాత్ర

### -ఘనంగాప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని రెవెన్యూ శాఖ కార్యాలయం సమీపంలో బుధవారం తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 91 వ జయంతి వేడుకలను ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో రాష్ట్ర నాయకులు పీఎస్ఆర్ హాజరై మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సీపెల్లి శంకర్, మండలం లోని విశ్వబ్రాహ్మణులు, రాజారాంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ గెల్లు చంద్ర శేఖర్ యాదవ్ తో కలిసి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి నాగసముద్రాల శ్రీనివాస్, కోశాధికారి మదుప మనోహర్, ఉపాధ్యక్షుడు సింహరాజు సత్యనారాయణ మరియు రాజారాంపల్లి, కొత్తపేట, గుల్లకోట, పాతగూడూరు, ముంజంపల్లి గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘాల అధ్యక్షులు మదుప సత్యనారాయణ, పాలోజి శ్రీనివాస్, సింహరాజు లక్ష ్మణా చారి, చింతల రమేష్, సజ్జనపు శ్రీనివాస్, ఎండపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం యువజన సంఘం అధ్యక్షుడు మదుప శ్రీకాంత్, ఎండపల్లి మండల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వామి గుడి ధూప దీప నైవేద్య నిత్య అర్చకుడు తిప్పర్తి గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

### -రూ. 50 వేలు సహకరించిన సంధి మల్లారెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నరసింహుని పేట గ్రామానికి చెందిన అన్నారపు కరుణ మల్లయ్య దంపతుల కూతురు అక్షి త క్యాన్సర్ బాదినపడి చికిత్స పొందుతూ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందింది. పేద కుటుంబమైన మల్లయ్య తన కూతురి చికిత్స నిమిత్తం అప్పులు చేసి కూతురు బ్రతుకుతాదని ఆశతో చికిత్స అందించారు. కానీ ఆ చిన్నారి పాప వృత్తి చెందడంతో అప్పుల పాలైన కుటుంబానికి ఆదుకోవాలనే మంచి మబస్సు తో పెగడపల్లి మండలం నరసింహుని పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి బాధిత కుటుంబానికి రూ. 50 వేయిలు ఆర్థిక సహాయాన్ని బుధవారం కుటుంబ సభ్యులకు అందించి ఉధారతను చాటుకున్నారు. పేద కుటుంబాలకు సహకరిస్తున్న సంధి మల్లారెడ్డి కుటుంబాన్ని గ్రామ, మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# ధర్మపురి వార్త

## ఘనంగా ప్రొ॥జయశంకర్ జయంతి వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ డాక్టర్ జయశంకర్ జయంతి సందర్భంగా గొల్లపల్లి గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనం లో, వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో బుదవారం వేరు వేరుగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పూలు చల్లి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సదా చిరస్మరణీయుడని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్నీ త్యాగం చేసిన మహానీయుడని జయశంకర్ జీవితం యువతకు స్పూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు శ్రీ కోటి భూమయ్య, ప్రధాన కార్యదర్శి ఎదురుల్లాపురం లక్ష ్మణ చారి, చింతల సత్యం, పోలుకల రాజ గణేష్ ,వెంకట స్వామి, తాడూరి సత్యనారాయణ, శంకరయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న పిఎస్ఆర్

### -బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు,( బాపు) బుధవారం పలు కార్యక్రమాలకు హాజరై అనంతరం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు, అలాగే మండల కేంద్రంలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అలాగే కొత్తపేట గ్రామానికి చెందిన పిల్లి లక్షీ ్మ నర్సయ్యల కూతురు వివాహానికి పీఎస్ ఆర్ కు ఆహ్వాన పత్రిక అందజేయగా వివాహానికి హాజరై ,5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం రాజారాంపల్లి గ్రామానికీ చెందిన తమ్మనవేని లక్షీ ్మ కొంత కాలంగా అనారోగ్యం తో బాధ పడుతుండగా వారింటికి వెళ్లి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తి పాక సుధాకర్ కొద్ది రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట మండల నాయకులు, పీఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు,

## రుణం తీసుకున్న రైతులకు డివిడెండ్ చెక్కుల పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో రుణం కలిగిన రైతులకు వాటాదనంపై అందించే డివిడెండ్ ను సహకార సంఘం అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. సహకార సంఘంలో రుణం తీసుకున్న 1109 మంది రైతులకు వాటాదనంపై 6 !! డివిడెండ్ రూ.694521 విలువగల చెక్కులను సహకార సంఘంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లించాలని సూచించారు. పంపిణీ చేసిన డివిడెండ్ తమ బ్యాంకు ఖాతాలలో జమ అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు షేర్ల రాజేశం , డైరెక్టర్లు రమేష్, రవి, లక్షి ్మ, రాజు, సహకార సంఘం సీఈఓ అయ్యోరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్టేట్ ఫంక్షన్ లాగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని, జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా పేరు పొందారని, ప్రొఫెసర్ జయశంకర్ 1934, ఆగస్టు 6న జన్మించారని, 2011, జూన్ 21న మరణించారని, ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటారని, వివిధ కార్యక్రమాలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా



ఉన్నతాధికారులు స్మరించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా కలిసి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, కలెక్టరేట్ ఏ.ఓ. హకీం, బీసీ సంక్షేమ శాఖ సునీత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి చిత్రు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిసిల 42శాతం రిజర్వేషన్లకై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..

## - ఢిల్లీ జంతర్‌మంతర్‌లో.. సత్తా చాటిన హుజురాబాద్ కాంగ్రెస్ నేతలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమగ్ర కులగణన సర్వే జరిపించి, రోల్ మోడల్‌గా దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని, దేశంలో తెలంగాణతో పాటు అన్ని రాష్ట్రాలలో బిసిలకు ఆయా రాష్ట్ర జనాభాల ఆధారంగా బిసిలకు అన్ని రంగాలలో సమూచిత స్థానం కల్పించాలంటే 42శాతం బిసి రిజర్వేషన్ల సాధనకై కాంగ్రెస్ అధిష్టానం కట్టుబడి ఉందని, తెలంగాణ రాష్ట్ర కరీంనగర్ పాత జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లు ఢిల్లీలో జంతర్‌మంతర్ వేదికపై మరోసారి తేల్చిచెప్పడంతో హుజురాబాద్ సత్తా మరోమారు మారుమ్రోగింది. జంతర్‌మంతర్‌లో బుధవారం జరిగిన మహాధర్నా కార్యక్రమానికి జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో పాటు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలతో ప్రత్యేక్షమయ్యారు. ఈ సందర్భంగా జంతర్‌మంతర్ వేదికపై శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏఐసిసి సభ్యులు రాహుల్‌గాంధీ ఆలోచన విధానం మేరకు రాష్ట్రంలో బిసిల సమగ్ర కులగణన నిర్వహించడం జరిగిందని, ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసిల్లో మంచి పేరు వస్తుందని జీర్ణించుకోలేని భారతీయ జనతా పార్టీ (ఎన్‌డిఏ) ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలు మోకాలడ్డుతున్నారని మంత్రులు తీవ్రంగా దుయ్యబట్టారు. 42శాతం రిజర్వేషన్ సాధించి తీరుతామని నాలుగు మాసాల క్రితం క్యాబినేట్‌లో బిల్లు ఆమోదించి, రాష్ట్ర గవర్నర్ అందించి, అక్కడి నుండి రాష్ట్రపతికి వచ్చి నెలలు గడుస్తున్న అమోదించడంలో ప్రధాని మోది అడ్డుపడుతూ, కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. రేపు బిజెపి, బిఆర్ఎస్ నేతలు గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వెళ్లి బిసిలను ఏ మొఖం పెట్టుకుని అడుగుతారని మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లు సూటిగా ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలను గుర్తించి, బిసిల సమగ్ర అభ్యున్నతికి అన్ని రంగాలలో 42శాతం రిజర్వేషన్ అమలు జరగడానికి బిజెపి ప్రభుత్వం తక్షణంగా రాష్ట్రపతి ముర్ము చేత బిల్లు అమోదింపజేయాలని మంత్రులు డిమాండ్ చేసారు. లేనిపక్షంలో రానున్న 2029 ఎన్నికల్లో బిజెపి ఎన్‌డిఏ కూటమిని గద్దె దింపి, రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చేసిన మరుక్షణమే 42శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చి తీరుతాయని వారు శపథం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలను రెండు వందల మందికి పైగా జంతర్‌మంతర్ వద్ద చేరుకున్నారు. ఎక్కడ చూసిన ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో హుజురాబాద్ కాంగ్రెస్ నేతలు నినాదాలతో హోరెత్తించారు. జంతర్‌మంతర్ వద్ద దీక్షలో హుజురాబాద్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఒడితల ప్రణవ్, వేం నరేందర్‌రెడ్డిలతో పాటు పిసిసి మాజీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంత రమేష్, దేశిని కోటి, నేరేళ్ల మహేందర్‌గౌడ్, బాల్సాని రమేష్‌గౌడ్, పెద్ది కుమార్, ఇంగిలే రామారావు, కొల్గూరి కిరణ్‌లతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

జీవితమంతా తెలంగాణ ఉద్యమానికి, స్వరాష్ట్ర ఏర్పాటుకు అంకితం చేసిన గొప్ప విద్యా వేత్త ఆచార్య జయశంకర్ అని , వారి సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి పురస్కరించకుని చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణనే తన ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మలి దశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనం గా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికీ.. మన అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డి.పి.ఆర్.ఓ., వి.శ్రీధర్, జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఏడి మైనింగ్ క్రాంతి కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాంచందర్, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు జీవన నైపుణ్యాలు నేర్పించాలి

- విధుల్లో నిరక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు
- కలెక్టర్ పమేలా సత్పతి
- కేజీబీవీలకు కుట్టు మిషన్ల పంపిణీ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జీవన నైపుణ్యాలు నేర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం జిల్లాకేంద్రంలోని సప్తగిరి కాలనీ కేజీబీవీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోని 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు 2 చొప్పున కుట్టు మిషన్లు, 11 మోడల్ స్కూల్ బాలికల హాస్టళ్లకు రిఫ్రిజిరేటర్లు, దోమల నియంత్రణ పరికరాలు అందజేశారు. విద్యార్థులకు కుట్టు మిషన్ల శిక్షణ నేర్పించేందుకు ఇన్స్రక్టర్ లను నియమించినట్లు తెలిపారు. సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని విద్యార్థులను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఒకేషనల్ కోర్సు లో భాగంగా ప్రాథమిక అంశాలు నేర్పించాలన్నారు. అనంతరం స్టోరూమ్, వంటగది పరిసరాలు కలియ తిరుగుతూ సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విధుల్లో నిరక్ష ్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే మాట్లాడుతూ.. క్రమ శిక్షణతో మెలుగుతూ సమయం వృథా చేయకుండా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని కృపారాణి, అధికారులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ విషయంలో మాట తప్పిన ప్రభుత్వం

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

ధర్మపురి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విమర్శించారు. వికలాంగులకు , చేయూత పెన్షన్ లబ్ధిదారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ను పెంపు పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్మపురి పట్టణంలో బుధవారం మహా గర్జన సన్నాక సదస్సు ను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రూ.2 వేలు పెన్షన్ మొత్తాన్ని రూ.4 వేలు చేస్తామని, వికలాంగుల పెన్షన్ ను రూ.4 వేల నుండి రూ. 6 వేలు వరకు పెంచుతామని, అలాగే జీవచ్ఛంలో ఉన్నటువంటి బాధితులకు రూ. 15 వేలు పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతుందని ఒక్కొక్క పెన్షన్ దారుడు సుమారు రూ. 40 వేలు నష్టపోయారని , ప్రభుత్వం వీటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హామీ ఇచ్చిన మేరకు పెన్షన్ మొత్తాన్ని పెంచే వరకు ఉద్యమిస్తామని, ఈనెల 13న హైదరాబాదులో మహా గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంల ఎమ్మార్పీఎస్ నాయకులు చందోలి శ్రీనివాస్, పారిపెల్లి రాజమల్లయ్య, రాయుల్ల రవికుమార్, చిర్ర లక్ష్మణ్, అరికెళ్ల సతీష్, ఒపెనపల్లి సతీష్, శ్రీధర్, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.



## 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధనకై ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న మునిసిపల్ మాజీ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ పోరుబాట42 శాతం బీసి రిజర్వేషన్ల సాధనకై న్యూఢిల్లీ జంతర్మంతర్ వేదికగా బుధవారం మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ తెలంగాణ లో బీసీలకు 42 శాతం విధ్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీ లో ఆమోధించి పంపిన బిల్లు పై కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొనేలా బుధవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ లో సీఎం శ్రీ రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

## ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళులు అర్పించిన మాజీ మంత్రి రాజేష్ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ఉద్యమ పితామహుడు, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సంద ర్భంగా ఆయన విగ్రహానికి తెలంగాణ భవన్ లో బుధవారం మాజీ మంత్రివర్యులు రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ఆదర్శంగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలు అమోఘమైనవని, ఆయన ఆశయాలనే ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని" ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతటితోపాటు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను గుర్తుచేస్తూ, ఉద్యమ గాథలను నూతన తరం యువతకు తెలిపే బాధ్యత మనందరిపై ఉందని శ్రీ రాజేశం గౌడ్ అన్నారు.

## డివైడర్ దూకి.. కారును ఢీ కొట్టిన కారు

తిమ్మాపూర్,ప్రభాత వార్త :





డివైడర్ దూకి ఎదురుగా వచ్చి మరో కారును ఢీ కొనడంతో కారులోని మహిళకు గాయాలయ్యాయి. కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. స్థానికుల వివరాల ప్రకారం వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డి ఆయన భార్య మాధవి పిల్లలతో కలిసి బుధవారం సాయంత్రం హైదరాబాద్ వెళ్తున్నారు. ఈ క్రమంలో రామకృష్ణ కాలనీ స్టేజీ సమీపంలో చిగురుమామిడి మండలానికి చెందిన కారు కరీంనగర్ వెళ్తూ అదుపుతప్పి డివైడర్ను ఢీకొని ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో మాధవికి గాయాలయ్యాయి. ప్రమాదం జరగడంతో వెనుక వచ్చిన బస్సు నిలుపుగా బస్సు వెనక ఉన్న మినీ గూడ్స్ ట్రక్కును వేగంగా వచ్చిన మరో మినీ గూడ్స్ ట్రక్ ఢీ కొట్టడంతో బస్సు, రెండు మినీ ట్రక్కులు ఒకదానికి ఒకటి ఇరుక్కుపోయి. దీంతో వాహనాలు వెళ్లలేని స్థితిలో కిలోమీటర్ మేర ట్రాఫిక్ స్తంభించింది. స్థానికులు 108లో గాయపడ్డ మాధవిని ఆసుపత్రికి తరలించారు. బ్లూకోల్ట్ సిబ్బంది సురేష్, రవి చేరుకొని అతికష్టం మీద ట్రాఫిక్ క్లియర్ చేశారు. ప్రమాదం జరిగిన విషయం వెంటనే సమాచారం అందించిన టోల్ ప్లాజా సిబ్బంది నిరక్ష్యంగా వ్యవహరించారని స్థానిక యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నూకపెల్లి సరస్వతిమాత ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు

-పసుపు అలంకారంలో అమ్మవారి దర్శనం
-చిన్నపిల్లలకుఅక్షరాబ్యాసాలు ,అన్న ప్రాసన
-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లాలోని నూకపెల్లి అర్బన్ కాలనీలో కోలువై ఉన్న సరస్వతి దేవి ఆలయంలో శ్రావణమాస పూజలు భక్తులచే ఘనంగా నిర్వహించారు అమ్మవారి ఆలయ అర్చకులు కేతారాజు లక్ష్మీ ్మ నరసింహ రాజు వారి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు పూజల్లో భాగంగా ఉదయం 6 గం లకు సుప్రభాతం సేవ నిర్వహించి తదుపరి అమ్మవారిని 20కిలోల పసుపుతో అలంకారం చేసి భక్తులకు దర్శనమిచ్చారు 9గంలకు భక్తులచే సరస్వతి హోమం నిర్వహించారు తదుపరి చిన్నపిల్లలకుఅక్షరాబ్యాసం , అన్నప్రాసన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు మద్యాహన్నం 12 గం లకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో సుమారు 300మంది భక్తులకు పైగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ బండారి కమలాకర్ రావు బండారి వేణుగోపాల్ రావు, ఏలిమిల్ల సత్తయ్య,గంప రాములు, బోనగిరి సురేష్, ఏల్లాల రాంగోపాల్ రెడ్డి, బండారి దివాకర్ రావు, ఒగులపు గంగమల్లు,చకినంప్రసాద్,బాపురెడ్డి,నిమిషకవి దశర్నథ మరియు ఆలయ కమిటీ తదితరులు భక్తులుపాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో రోబోటిక్స్ శిక్షణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ



అందించేందుకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో "రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ కార్యక్రమం జగిత్యాల జిల్లాలోని 10 ప్రభుత్వ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో 7, 8, 9 తరగతులకు చెందిన 1311 మంది విద్యార్థిని విద్యార్థులు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేయబడ్డాయి. పాఠశాలలకు రోబోటిక్స్ కిట్లు అందజేయబడ్డాయి, తద్వారా విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని అభ్యాసంలోకి తీసుకువెళ్లగలుగుతారు. శిక్షణ అనంతరం విద్యార్థులు ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లు తీసుకోవడంతో పాటు, స్థానిక మరియు వార్షిక రోబోటిక్స్ ప్రదర్శనల్లో పాల్గొనే అవకాశాన్ని పొందనున్నారు. ఈ పాఠశాలల్లో రోబోటిక్స్ శిక్షణను విజయవంతంగా నిర్వహించడంలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, జగిత్యాల విద్యార్థులు మరియు సోహం అకాడమీ నిపుణులు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమం గైన్ సైట్ సంస్థ స్పాన్సర్‌షిప్‌తో నిర్వహించబడింది. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి, పాఠశాల స్థాయిలో ఆవిష్కరణలకు దారితీయడమే మా ప్రధాన లక్ష్యం" అని సోహం అకాడమీ ప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా విద్యా అధికారి రాము , జిల్లా విజ్ఞాన అధికారి రాజశేఖర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ, జగిత్యాల సిబ్బంది కీలక పాత్ర పోషించారని అందరికీ సోహం అకాడమీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్యాంక్ బండ్ పై ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేయాలి

బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు
కూర్మాచలం ఉమా మహేష్


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్.కే. ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల వద్ద బీసీ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను యువత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ సార్ జీవిత చరిత్ర తెలిసేలా రాష్ట ప్రభుత్వం ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జయశంకర్ సార్ పేరిట ఒక పథకాన్ని ప్రవేశపెట్టి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఆర్థికంగా చేయుతా అందించాలని, నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వం జయశంకర్ సార్ కి సరైన గౌరవం అందించలేదని...ప్రభుత్వం రాష్ట సచివాలయంలో , ట్యాంక్ బండ్ పై జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట ప్రభుత్వం వెంటనే తెలంగాణ జాతిపితగా జయశంకర్ సార్ ను అధికారికంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు ప్రహ్లాద శ్రీనివాస్ ( అభి) , కండెల మహేష్, పవన్, స్వామి, జగన్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జగిత్యాల టౌన్ ఎస్ఐ సి. హెచ్. రవికిరణ్ అన్నారు. సైబర్ నేరాలపై స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశం లో ఎస్ఐ మాట్లాడారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ వివరాల సమాచారం అపరిచిత వ్యక్తులకు ఇవ్వరాదని, ఇతరులకు ఓటీపి నంబర్ తెలుపవద్దని, మోసాలబారిన పడ్డ సందర్భం లో 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆలియామక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి తిరుపతి రెడ్డి, అధ్యాపకులు తిరుపతి, రిజ్వానా, పిసి మురళి తదితరులు పాల్గొన్నారు.

## యూరియ కొరత తీర్చాలి

చందుర్తి ఆగస్టు :6 ప్రభాతవార్త

చందుర్తి మండలంలో రైతులకు యూరియా కొరతను తీర్చాలని తహాశీల్దార్ శ్రీనివాస్ కు బిజెపి నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి లు మాట్లాడుతూ యూరియా కోసం రైతులు సహకార సంఘ కార్యాలయాల ముందు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యూరియ కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ తిరుపతి, మేడిశెట్టి శ్రీహరి, రమేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా చేపట్టారు. ఎంపిడిఓ సురేష్ ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని, తెలంగా ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి, రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

### 16 తులాల బంగారు నగలు రికవరీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అత్తినేని చంద్ర మోహన్ చందు తండ్రి సతయ్య, సంవత్సరాలు, రాయికల్ మండలం అయోధ్య గ్రామ నివాసి, ప్రస్తుతం రాయికల్లో నివసిస్తున్నాడు ఇతడు డాసియర్ క్రిమినల్. గతంలో పలు జిల్లాలలో దొంగతనాలకు పాల్పడి, పీడ యాక్ట్ కింద జైలుకు కూడా వెళ్లి వచ్చాడు.ఇతని పై దాదాపు 25 క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఘటన వివరాలు 2025 ఆగస్టు 6వ తేదీన, జగిత్యాల పట్టణంలోని శంకులపల్లి ఎడ్లబొమ్మ వద్ద వాహన తనిఖీల సమయంలో నిందితుడు అత్తినేని చంద్ర మోహన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పంచుల సమక్షంలో నిందితుడిని విచారించగా, గతంలో జరిగిన 7 దొంగతనాల కేసులలో తాను పాల్పడినట్లు ఒప్పుకున్నాడు.నిందితుడి వద్ద నుండి సుమారు 16 తులాల బంగారు నగలు మరియు ఒక ద్విచక్ర వాహనం రికవరీ చేయబడింది.నిందితుడిని అరెస్ట్ చేసి జగిత్యాల పోలీస్ స్టేషన్కు తరలించి, రిమాండ్ నిమిత్తం జగిత్యాల కోర్టుకు పంపి,అనంతరం జైలుకు తరలించారు.

## డిల్లీ ఆందోళనలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి

### -బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్

*నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని వరంగల్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ ఓర్సు తిరుపతి డిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో రాహుల్‌గాంధీ ఆదేశాలను ముందుకు తీసుకుపోతున్న క్రమంలో ఇట్టి బీసీ బిల్లును వ్యతిరేకిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానం సరికాదన్న దేశవ్యాప్తంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా ఈ బిల్లు ఉంటుందన్నారు. బిల్లు అమలు కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఆందోళను మరింత ఉధృతం చేసేందుకు తమవంతు కృషి ఉంటుందని అన్నారు. ఆయనతో పాటు పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమర్, ఇతర నాయకులు ఉన్నారు.

## వన ప్రేమి అవార్డు గ్రహీత గోకా రామస్వామి 71వ జన్మదిన వేడుకలు

*నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త*

పట్టణంలోని శాంతి వనంలో పట్టణానికి చెందిన పర్యావరణ వేత్త, వన ప్రేమి అవార్డు గ్రహీత గోకా రామస్వామి 71వ జన్మదిన వేడుకలు బంధు మిత్రులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలే ప్రాణం గా తన పుట్టినరోజు సందర్భంగా ప్రతీ సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సమాజం లోని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమం గా చేపట్టి అడవుల శాతాన్ని పెంచడానికి సామాజిక బాధ్యత గా గుర్తించి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

## కేజీబీవి పాఠశాలలో ముందస్తు రక్షబంధన్ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం నిర్వహించిన ముందస్తు రక్షాబంధన్ వేడుకలు, వనమహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతాకుమారి హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు అనంతరం విద్యార్థినిలతో కలిసి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.కాంతా కుమారి మాట్లాడుతూ అలెగ్జాండర్ కాలం నుంచి రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నారని అలెగ్జాండర్ పురుషోత్తముడితో యుద్ధం చేస్తున్నప్పుడు పురుషోత్తముడు భార్య తమను రక్షి ంచాలని తన కొంగు చివరి అంచును చింపి అలెగ్జాండర్ కు రాఖీ లా కట్టిందని ఆరోజు పౌర్ణమి కావడంతో అప్పటినుంచి ప్రాచుర్యంలోకి వచ్చిందన్నారు.సోదర సోదరీమణుల మధ్య బలమైన రక్షణ బంధం ఏర్పరిచేదే రక్షాబంధన్ అన్నారు.ప్రతి ఒక్కరు చెట్లను పెంచే బాధ్యతను చిన్ననాటి నుండే అలవర్చుకోవాలని వాటి వల్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని చెట్లు స్వచ్ఛమైన గాలిని అందించి ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడతాయన్నారు.విద్యార్థులు విద్య తో పాటు క్రీడలలో నైపుణ్యం సాధించాలన్నారు.విద్యా, క్రీడల వల్ల భవిష్యత్ లో అనుకున్న లక్ష్యాలను సాధిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ పద్మ, బోధన, బోధనేతర సిబ్బంది, బి బి కే ఫౌండర్ బొమ్మేన కుమార్, నాయకులు తాడూరు సత్యనారాయణ, కిష్టంపేట రమేష్ రెడ్డి, గురిజల బుచ్చిరెడ్డి, మద్దూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హైస్కూల్‌లో తిధి భోజనం

*నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త*

పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో బుదవారం విద్యార్థులకు తిధి భోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ ఒక ప్రత్యేకమైన కార్యక్రమం సందర్భంగా నిర్వహించే భోజన కార్యక్రమాన్ని తిధి భోజనం అంటారని ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో హర్షనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణచారి పెళ్లిరోజును పురస్కరించుకొని విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణచారితో పాటు ఉపాధ్యాయులు తిరుపతి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిని ఇంటి నుండి గెంటివేసిన కొడుకు కోడలు

### -చేరదీసిన సఖీ సెంటర్

*నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త*

వృద్ధురాలైన తల్లిని ఆదరించాల్సిన ఓ కొడుకు తన భార్యతో పాటు తన తల్లిని ఇంటి నుండి గెంటివేయడంతో ఆ వృద్ధురాలు అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన సఖి సెంటర్ సిబ్బంది ఆ వృద్ధురాలిని చేరదీశారు. వివరాల్లోకి వెళితే నెక్కొండ మండలం చిన్నకోర్పోలు గ్రామానికి చెందిన బత్తిని సంపతమ్మకు ఇద్దరు కూతుళ్లు కొడుకు ఉన్నారు. సంపతమ్మ తన ఇంట్లోనే ఏడాది నుంచి ఒంటిరిగా ఉంటుంది. ఈ రెల రెండున కొడుకు కోడలు తనను కొట్టి ఇంట్లో నుంచి గెంటి వేయడంతో సంపతమ్మ స్థానిక ఆర్డీవో ఉమారాణికి ఫిర్యాదు చేయగా ఆర్డీవో నెక్కొండ ఎస్ఐ మహేందరెడ్డికి ఫిర్యాదు చేశారు. వెంటనే వారిపై కేసు నమోదు చేసి ఇట్టి విషయాన్ని జిల్లా సఖీ సెంటర్‌కు తెలియజయగా సఖి సెంటర్ కేస్ వర్కర్ తిరుమల మల్టీ పర్పస్ వర్కర్ సుజాతలు చేరదీశారు.



## మాదిగలు ఐకమత్యంతో ముందుకు సాగాలి

### బండపల్లిలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

చందుర్తి ఆగస్టు 6 ప్రభాతవార్త




మాదిగలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మహంకాళి శంకర్ అన్న,చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను బుధవారం ఆవిష్కరించారు, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మహంకాళి శంకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేశారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ సాధించుకోవడం శుభ పరిణామం అన్నారు, మాదిగల అందరూ ఐక్యంగా ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుమ్మరి దయాకర్ నాయకులు బింగి స్వామి, మల్యాల గంగ నర్సయ్య, మహంకాళి లచ్చయ్య, గసికంటి శశి, కుమ్మరి రాములు,బింగి శంకర్, కుమ్మరి ఆశయ్య, గొర్రె రామస్వామి,కుమ్మరి లచ్చయ్య, గసికంటి స్వామి, నర్సయ్య, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా తప్పిన ప్రమాదం

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి ఎక్స్ రోడ్ వద్ద ఇసుక ట్రాక్టర్ బోల్తాపడగా పెద్ద ప్రమాదం తప్పింది. ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన తాడూరు సాయి కొండాపూర్ మూలవాగు నుండి ఎగ్లాస్పూర్ గ్రామానికి ఇసుక ట్రాక్టర్ తీసుకొని వెళుతుండగా నిమ్మ పెల్లి ఎక్స్ రోడ్ వద్ద ట్రాక్టర్ బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ సాయి చాకచక్యంగా తప్పుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

## తల్లిపాల వారోత్సవాల వేడుకలు

*చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త*

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుదవారం తల్లిపాల వారోత్సవాల వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రంలో ఇందుకు సంబంధించిన ప్రదర్శన చేపట్టారు. శిశువులు ఆరోగ్యంగా ఉండాలని వారి ఎదుగుదలకు రోగ నిరోదక శక్తి పెరిగేందుకు తల్లిపాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. అప్పుడే పుట్టిన చిన్నారులకు తల్లిపాలు అందించాలన్నారు. అలాగే చిన్నారులకు ఎలాటి ఆహారం అందివ్వాలో వారు తల్లులకు వివరించారు. పాఠశాల హెచ్ఎం రవి, ఉపాధ్యాయుడు కిరణ్, అంగన్వాడీ టీచర్లు కుంథ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సార్ జయంతి వేడుకలు

*నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త*

తెలం గాణ సిద్ధాంత కర్త ప్రొఫేసర్ జయ శంకర్‌సార్ జయంతి వేడుకలు మండలం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో బుదవారం రాజకీయాలకు అతీతంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడంతో పాటు ఆయన సూచించిన విషయాలను గుర్తు చేసుకున్నారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో పి.రవి, వివిధ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల స్థానిక నాయకులు జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి ఆ మహానుభావుడి ఆశయ సాధన కోసం నేటి యువత యువత ముందుకు సాగాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నడుమ ఉపాధ్యాయులు జయశంకర్‌సార్ జయంతి వేడుకలు నిర్వహించగా బోల్లోనిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు జయశంకర్‌సార్ చిత్రపటాలను గీసి పలువురిని అబ్బూర పరిచారు. మొత్తంగా జయశంకర్‌సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

## సింగరేణి ఆర్జీ 2లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జిఎం కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ హాజరై ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విశిష్ట అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, జిఎం రక్షణ కార్పొరేట్ చింతల శ్రీనివాస్, జిఎం ఎఎల్‌పి కె.నాగేశ్వర రావ్, జిఎం రక్షణ ఆర్జీ రీజియన్ ఎస్.మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ వివిధ దశలలో కొనసాగిన తెలంగాణ ఉద్యమంలో మొదటి నుండి తెలంగాణ సాధనలో అహర్నిశలు కృషి చేసిన ఆచార్య జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అన్నారు.రాష్ట్రం అన్నీ రంగాలలో అభివృద్ధిలో నిలుపడంలో మన సింగరేణి పాత్ర ముఖ్యమైనదని అన్నారు. వారి జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని మనకు కేటాయించిన లక్ష్యాలను సాధిస్తూ కంపనీ పురోభివృద్ధికి తోడ్పడుతూ తద్వారా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డీజీఎం ఐఇ మురళీకృష్ణ, డీజీఎం వర్క్ షాప్ రాంరెడ్డి, యునియాన్ నాయకులు, జియం ఆఫీస్‌లో పనిచేస్తున్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీపై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫొటోను ముద్రించాలి

కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరశురాం



పెద్దపల్లి, ప్రభాతవార్త:

కరెన్సీ పై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జెరిపోతుల పరశురాం డిమాండ్ చేశారు. కరెన్సీ పై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫొటో ముద్రించాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి (సిపిఎస్ఎస్) ఆధ్వర్యంలో దేశ వ్యాప్త పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా ఆయన మాట్లాడారు. 1921లో ఇంపిరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి 1935 ఏప్రిల్ 1 రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఏర్పడిరదన్నారు అన్నారు. జాతీయ జెండా రూపాకల్పన కమిటీ ఏర్పడ్డ రోజు జాతీయ జెండాలో అశోక చక్రం పెట్టిన రోజు జూన్ 23 నుండి 26 జనవరి 2026 వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి లక్ష మందితో పోస్ట్ కార్డ్స్ పంపిస్తామని, ఈ అంశం పై పార్లమెంట్‌లో ప్రస్థావించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ జాతీయ అధ్యక్షుడు జాన్, ఓబిసి విద్యార్థి విభాగం జాతీయ అధ్యక్షులు కిరణ్, కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధ నసమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, చంద్రహాస్, బి.సంపత్ తదితరులున్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు కొనసాగించాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య హాజరై ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి దశ ఉద్యమం నుండి మలి దశ ఉద్యమం వరకు అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ సాధనలో ముఖ్య భూమిక పోషించిన ఆచార్య జయశంకర్ సేవలు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేనిమన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మునీర్ రావి సదానందం , మాదాసు సతీష్ ,బంగారు రమేష్, శివరామకృష్ణ, మొగిలి సదానందం, రామచంద్రం ,తదితరులు ఉన్నారు.

## ఆచార్య జయశంకర్ త్యాగం చిరస్మరణీయం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆచార్య జయశంకర్ త్యాగం చిరస్మరణీయమని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి పురస్కరించుకొని బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో వారి త్యాగం చిరస్మరణీయమని, తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మజ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని,ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వాణిశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టబద్ధ హక్కులు అమలు చేయించాలని ఎఎల్‌సికి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్, పండగ సెలవులు, చట్టబద్ధమైన హక్కులు అమలు చేయించాలని రామగుండం, మంచిర్యాల ఎఎల్‌సి (సెంట్రల్)కి తెలంగాణ రైల్వే కాంటాక్ట్ క్యాజువల్ అండ్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ రామగుండం డిపోటీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. రామగుండం రైల్వే డిపో ఆర్‌ఓహెచ్, సైడిరగ్, హౌస్ కీపింగ్ విభాగాలలలో గత 15, 20 సంవత్సరాలుగా శ్రీ బాలాజీ ఇంజనీరింగ్ ఎంటర్ప్రైజెస్, ధనలక్ష్మి ఇంజనీరింగ్ ఎంటర్ప్రైజెస్ వద్ద కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారని, వారికి ఇప్పటి వరకు ఎలాంటి చట్టపరమైన బోనస్, లీవులు, పండుగ సెలవులు సర్వీస్ పే లాంటివి అమలు కావడం లేదని అన్నారు. అసలే చాలీచాలని వేతనాలతో బ్రతుకులాగుతున్నారని, చట్టపరంగా హక్కులు అమలు కాకపోవడం మూలంగా కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. కాంట్రాక్టర్ కార్మికులకు రావాల్సిన 8.33 బోనస్, సంవత్సరానికి 18 లీవులు, 15 రోజుల సర్వీస్ పే, 9 పండుగ సెలవులు ఇప్పించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, రైల్వే యూనియన్ ఉపాధ్యక్షులు ఎండి.యాసిన్, కోశాధికారి కె.తిరుపతి, యు.సరళ, ప్రదీప్, రాధ, సతీష్, శ్రావణ్ పాల్గొన్నారు.

## బిటి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు

మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని పెద్ద మజీద్ నుంచి అమర్ నగర్ వరకు జరుగుతున్న బిటి రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణం అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డుల్లో దాదాపు 33 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజ్‌లు నిర్మించడం, అలాగే దేవిడి నుండి చాకలి ఐలమ్మ విగ్రహం, శంకర్ గంజ్ నుండి జెండా చౌరస్తా వరకు, జెండా చౌరస్తా నుండి శుభాష్ విగ్రహం వరకు బీటీ రోడ్డు పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ వారికి సహకరిస్తున్న పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. పెద్దపల్లి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే విజయ రమణారావుకి మున్సిపల్ తరుపున, పట్టణ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్లు బండి అనిల్ కుమార్, వాణి, రాముడు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రానున్న స్థానిక ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నియోజకవర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లిలోని బిఎస్‌పి కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌ఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య హాజరై మాట్లాడారు. బిఎస్‌పిని మరింత బలోపేతం చేయడానికి వెంటనే మండల, సెక్టార్, బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్న తీరును ప్రజలకు వివరించాలని నేతలు కోరారు. అలాగే, బీసీ ప్రజలను మోసం చేయడానికి ఇతర పార్టీలు పడుతున్న కుట్రలను కూడా ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, వెంటనే బీసీ జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి, వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, జిల్లా సీనియర్ నాయకులు గొట్టే రాజు, పొగుల ఆనంద్, పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సిపెల్లి కొమురయ్య, రామగుండం ఇన్‌ఛార్జి జింక ఉదయ్, కోశాధికారి మల్లరపు రవికుమార్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారదా, బీవీపీ జిల్లా కమిటీ సభ్యులు మచ్చ రాహుల్, మచ్చ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## పరశురాంనగర్‌లో వీధి దీపాలకు మరమ్మత్తులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్ పరశురాంనగర్‌లో వీధి దీపాలకు మున్సిపల్ ఎలక్ట్రికల్ విభాగం సిబ్బంది బుధవారం మరమ్మత్తులు చేపట్టారు. పరశు రాంనగర్ మెయిన్ రోడ్డు నుండి ఫైవింక్లయిన్ వరకు సుమారు 21 వీధి దీపాలు గతంలో మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా 8 వీధి దీపాలకు కార్బన్ రావడం, లైట్లు చెడిపోవడం, కనెక్షన్లు తొలగిపోవడంతో, లైట్లు వెలగకపోగా ప్రధాన రహదారి మొత్తం చీకటి మయం కావడంతో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ మున్సిపల్ విద్యుత్ ఎఇ రాంజీ దృష్టికి తీసుకు పోయారు. దీంతో వెంటనే స్పందించిన ఎఇ సిబ్బందితో వచ్చి వీధి దీపాల మరమ్మత్తులు చేయించారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించిన మరమ్మత్తులు చేయించిన ఎఇ రాంజీకి దినేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాకతీయ జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో బుధవారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రవిబాబు మాట్లాడుతూ ఆనాటి ఉద్యమ కాలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులకు అనుకూలంగా ప్రజలను ఉద్యమం దిశగా చైతన్యం చేసి రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన వ్యూహాలను మలి దశ ఉద్యమ పోరాటంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన స్ఫూర్తి మరువ లేనిదని అన్నారు. ప్రజలు చేపట్టిన ఉద్యమ కార్యాచరణకు అనుగుణంగా వారిచ్చిన సలహాలు, సూచనలు, ఉద్యమంలో కొండంత ధైర్యాన్ని అందించాయని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నిజం చేస్తూ, వారి స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా మాత్రమే వారికి మనం అందించే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవిబాబు, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో మౌళిక వసతులు కల్పించాలి

-- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు




**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళిక సదుపాయాలు కల్పిస్తూ, మధ్యాహ్న భోజన వసతిని కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారావు వెంకటేష్ అన్నారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల ఆవరణను పరిశుభ్రత తో మంచి నీటి సౌకర్యం, మరుగు దొడ్లు నిర్మించాలని కోరారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ఉండే విధంగా వైద్యాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రామ్ యాదవ్, మండల నాయకులు పవన్ కళ్యాణ్, లక్కీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో నీటిపారుదల చేసుకోవాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



రెండు గ్రామాల రైతులు సమన్వయంతో, అవగాహనతో దేవాదుల నీటిని పారుదల చేసుకోవాలని, ఘర్షణలకు తావివ్వరాదని నీటిపారుదల శాఖ డిఈ ప్రశాంతి అన్నారు. సోమవారం రాత్రి నీటిపారుదల విషయంలో ఇరు గ్రామాల రైతుల మధ్య ఘర్షణలు జరిగిన నేపథ్యంలో బుధవారం హుజురాబాద్ మండలం దమ్మక్కపేట - కాట్రపల్లి గ్రామాల శివారులో ఇరు గ్రామాల రైతులతో హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్, ఇరిగేషన్ శాఖ అధికారులు కలిసి రెండు గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద కాలువకు సంబంధించిన నీటిని వంతుల వారీగా రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి సాగునీరు అవసరమని, ఉన్న నీటిని వృధా కాకుండా, గొడవలు లేకుండా వివాదాలకు తావివ్వకుండా సమన్వయంతో ఆలోచించి నీటిని పారించు కోవాలని అన్నారు. దీనికి రెండు గ్రామాల రైతులు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి - దమ్మక్కపేట రైతులు కాసనగొని కిరణ్, రవీందర్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ అరవింద్, లష్కర్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలబాకలో విద్యుత్ వినియోగదారుల లోక్ అదాలత్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని ఎలబాక విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో నేడు విద్యుత్ వినియోగదారుల లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు వీణవంక అసిస్టెంట్ ఇంజనీర్ సురేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు లో జమ్మికుంట ఉప విభాగం పరిధిలోని వినియోగదారులు కాలిన ట్రాన్స్ ఫార్మర్ల అమర్చుత, బిల్లుల్లో హెచ్చు తగ్గులు, సర్వీస్ పేరు మార్చుట, పునరుద్దరణ, డిస్ట్రిబ్యూటర్ల పెంపుదల, లోపలున్న మీటర్లు మార్చుట, కేటగిరీ మార్పు, నూతన సర్వీసుల మంజూరుల పై దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ సదస్సు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించ బడుతుందని, దీనిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా స్వర్గీయ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని తహశీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో బుధవారం స్వర్గీయ ఆచార్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తహశీల్ధార్ కార్యాలయంలో తహశీల్ధార్ అంబటి రజిత, డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్, రెవెన్యూ పరిశీలకుడు రవి తో పాటు సిబ్బంది జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకుడు శ్రీనివాస్ తో పాటు సిబ్బంది జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## గూడూరు లో వ్యవసాయ పద్ధతులపై విశ్లేషణ కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థినులు గ్రామంలోని రైతు వేదికలో, గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (పి.ఆర్.ఎ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు గ్రామం యొక్క మ్యాప్, గ్రామ వనరులు, జనాభా, వ్యవసాయ పద్ధతులు, పండించే పంటల అంశాలపై విశ్లేషణ చేపట్టారు. వారు గ్రామస్తులతో మమేకమై, వారి అనుభవాలు. అవసరాలను అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. కళాశాల విద్యార్థులు సి. చందన, వి. ఇందు, ఎమ్. మేఘన, ఎమ్. నాగలక్ష్మి, బి. లక్ష్మి, గ్రామస్తులతో నేరుగా మమేకమై పి.ఆర్.ఎ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలు, అవసరాలను అర్థం చేసుకునే అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతులు అంకతి సాంబయ్య, ఎస్. సాంబయ్య, ఎన్. భద్రయ్య, పి. వెంకటేశ్వర్లు, ఎమ్. చంద్రశేఖర్, గ్రామ వ్యవసాయ అధికారి బి. ప్రశాంత్, కళాశాల ప్రొఫెసర్ శ్రీమతి కె. గోపిక, ఆర్.కె.వి.కె శాస్త్రవేత్త డాక్టర్ విశ్వతేజ పాల్గొన్నారు.

## రజక సంఘ భవనానికి భూమి పూజ

**కోరుట్ల, (కథలాపూర్) ప్రభాతవార్త :** కథలాపూర్ మండలంలోని దులూరు గ్రామంలో బుధవారం రోజున రజక సంఘ నూతన భవన నిర్మాణానికి సంఘ సభ్యులు భూమిపూజ చేశారు. రజక సంఘానికి పార్లమెంట్ సభ్యులు ఎంపీ బండి సంజయ్ కుమార్ నిధుల నుండి రూ.3 లక్షల మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, సహకారాన్ని అందించిన వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు, నరెడ్ల రవి,కాసోజీ ప్రతాప్,లక్ష్మి నర్సయ్య,రాజేష్, జెలందర్, మీన్ రెడ్డి, రాజారెడ్డి, వెంకటేష్, శ్రీమాన్, శ్రీకాంత్, రాజు, గంగారాం పాల్గొన్నారు.

## వరద కాలువకు నీటి విడుదల

భీమారం, ప్రభాతవార్త :

మేడిపల్లి మండలాల మీదుగా వున్నా వరద కాలువలో నీటి గురించి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడటం జరిగిందని గురువారం ఉదయం 10 గంటలకు ఎస్సారెస్పీ నుండి నీటి విడుదల జరుగుతుందని భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయంత్రం వరకు మన ఉమ్మడి మేడిపల్లి మండలానికి నీళ్లు రావడం జరుగుతుందని, ఈ ప్రాంత రైతుల పక్షాన వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## భీముదుబ్బ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

పలువురికి అన్నప్రాసన చేసిన కృష్ణారావు



**కోరుట్ల, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలను పట్టణంలోని భీముని దుబ్బ, 13,30,17 వార్డులోన్ని అంగన్వాడి సెంటర్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పలువురు పిల్లలకు అన్నప్రాసన చేపట్టారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చిన్నపిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మంచి పౌష్టికాహారాన్ని అందించాలని ఉద్దేశంతో వివిధ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి, డాక్టర్ కాసుల శృతిలయ, హెల్త్ సూపర్వైజర్ రమణ, మెడికల్ ఆఫీసర్ శివాని, ఏఎన్ఎం లు విజయలక్ష్మి ౖ, శిరీష, ఆశ వర్కర్లు అన్నపూర్ణ, శారద, జ్యోతి, అంగన్ వాడిలు టీచర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏంబేరి సత్యనారాయణ, ఏఆర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు

## స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల కౌన్సిలింగ్ మాన్యువల్ పద్ధతిలోని నిర్వహించాలి.

ఎస్టియు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్



**కోరుట్ల (కథలాపూర్), ప్రభాతవార్త :** ఎస్జీటీ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ లుగా పదోన్నతుల కౌన్సిలింగ్ మాన్యువల్ పద్ధతిలోనే నిర్వహించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు) జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరి కిరణ్ డిమాండ్ చేశారు.. బుధవారం కథలాపూర్ మండలంలో పలు పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు..వివిధ పాఠశాలల్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల పోస్టుల సంఖ్య ప్రతి సబ్జెక్టులో 15 కి మించి లేవని, గంటకు ఒక సబ్జెక్టు చొప్పున మాన్యువల్ పద్ధతిలో ప్రక్రియ పూర్తి చేయవచ్చునని వారు వివరించారు. చాలామంది ఉపాధ్యాయులు అనారోగ్య కారణాలు వ్యక్తిగత సమస్యలతో పదోన్నతులపై అయిష్టంగా ఉన్న కారణంగా ఆన్లైన్ పద్ధతిలో నిర్వహించడం ద్వారా బలవంతంగా అలాటైనా పాఠశాలలో చేరకుండా ఉండడంతో ఆ పోస్టు ఖాళీగానే మిగిలిపోయి విద్యాబోధనకు విఘాతం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాన్యువల్ పద్ధతిలో కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా అర్హులైన తదుపరి ఉపాధ్యాయునికి పదోన్నతి లభిస్తుందని ఏ పాఠశాలలో కూడా ఖాళీ పోస్టులు ఉండవని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పాలేపు శివ రామకృష్ణ, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్ల రాజ్ కిరణ్, అందె రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కటకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.